ఆదివారం

ప్రజాశక్తి

నవంబర్ 16, 2003

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో

స్వర్ణోత్సవకాంతులు

హ్యాపీ బర్త్‌డే

(16-11-2003 నుండి 22-11-2003 వరకు)

శ్రేయ
1సం॥, 16.11.2002
బబిత-శేఖర్
సనత్‌నగర్-హైదరాబాద్

టి. దినేష్‌చందన్
1సం॥, 16.11.2002
రేణుక-మధుసూధన్
కర్నూలు

యామిని
నవంబర్-16
శ్యామలదేవి-వెంకటరావు
రైలుపేట-గుంటూరు

ఎం. జ్యోతి
2సం॥, 16.11.2001
నాగేశ్వరమ్మ-మాణిక్యాలరావు
వేంపాడు-ప॥గో॥

డి. మానస
1సం॥, 17.11.2002
రాజేశ్వరి-వీరయ్య
ఖమ్మం

కె. నవీన్‌చంద్ర
6సం॥, 17.11.1997
శరత్‌కుమారి-కె.ఎక్స్.రాజు
జవహర్‌నగర్-హైదరాబాద్

బి.సమత- ఆదర్శ్
4సం॥, 18.11.1999- 1సం॥, నవంబర్-2002
పావని-పాపారావు
మాధవధార-విశాఖపట్నం

పి.వి.ఎస్.చౌదరి
2సం॥, 19.11.2001
అన్నపూర్ణ-శ్రీనివాసరావు
వేమవరం-ప్రకాశం

ఎల్.శివదుర్గాప్రసాద్
1సం॥, 19.11.2002
రాజేశ్వరి-రాజయ్య
దోర్నకల్-వరంగల్

ఎ. సుజిత
4సం॥, 19.11.1999
మహాలక్ష్మి-సువర్ణరాజు
చీమకుర్తి-ప్రకాశం

పి. శ్రీనాథ్- శ్రీనిక
3సం॥, నవంబర్-2000-5సం॥, నవంబర్-1998
జ్యోతి-సాయిరాం
షాబాద్-రంగారెడ్డి

పి. సంఘవి
5సం॥,21.11.1998
సునీత- భాస్కర్
రాంనగర్- హైదరాబాద్

వై. దిలీప్‌కుమార్
8సం॥, నవంబర్-1995
మస్తానమ్మ-రవింద్రబాబు
రావినూతలి-ప్రకాశం

కె. అభిరామ్‌గౌడ్
నవంబర్
కల్పన-రాఘవేంద్రగౌడ్
మహంకాళీవీధి

పి. సన్నీ
2సం॥, 21.11.2001
రత్నకుమారి-మోహన్‌కుమార్
సఖినేటిపల్లి-తూ॥గో॥

కిరణ్మయి- పవన్
నవంబర్
వేద-అనిల్‌కుమార్
బాపట్ల-గుంటూరు

ఎం. రవళిక
1సం॥, నవంబర్-2001
శోభారాణీ-శంకర్
అంబేద్కర్‌నగర్-సికింద్రాబాద్

జె. సునీల్‌కుమార్
నవంబర్
విమల-మోహన్
అనికేపల్లి-నెల్లూరు



లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి,
ఆదివారం అనుబంధం

కవర్ స్టోరీ బాగుంది

2వ తేదీ ఆదివారం అనుబంధంలో రాసిన 'ప్రపంచాన్ని మేల్కొల్పే పేపర్ బాయ్స్' కవర్ స్టోరీ చాలా బాగుంది. అలాగే 'విదేశీ మోజు–స్వదేశీ బూజు' కథ కూడా నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రజల్ని చైతన్యవంతులుగా చేయడానికి మీరు రాసే ఒక్కొక్క అక్షరం ఒక్కో ఆయుధం. ఇటువంటి వ్యాసాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను.

– రామ్‌నాథ్, చిత్తూరు

'ముందడుగు' మానవత్వానికి ప్రతీక

నవంబర్ 2 ఆదివారం అనుబంధంలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన 'ముందడుగు' మానవత్వానికి ప్రతీకలా, మంచితనానికి మారుపేరుగా నిలిచి అందరి సహకారాలతో జీవితాన్ని ముందుకు నడిపిస్తూ, జీవితంలో ముందడుగు వేయడం నిజంగా ఊహించని విధంగా ఒక మనిషి జీవితమే ఇందుకు ఉదాహరణ.

– మేడూరి సత్యనారాయణ,
తిరువూరు, కృష్ణాజిల్లా.

'పేపర్ బాయ్స్'ని కించపరచొద్దు

నవంబర్ 2 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన "ప్రపంచాన్ని మేల్కొల్పే పేపర్ బాయ్స్" గురించి వారి కష్టనష్టాలు, వారి ఇబ్బందుల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లిన ఉదంతం చాలా బాగుంది. పేపర్ బాయ్స్ చలి, వాన, చీకటి, కుక్కలు ఇవే కాక వాళ్ళ ఆర్థిక పరిస్థితులు కూడా తట్టుకుని ప్రపంచాన్నే నిద్రలేపుతూ, మన సమాజానికి సేవ చేస్తున్నారు. వారిని మనం గౌరవించాలే తప్ప, కించపరచకూడదు. ఒకరోజు పేపర్ వేయకపోతే చందాదారుడు ఒక మాటని, ఏజెన్సీ వాళ్ళు రెండు మాటలని వాళ్ళని అగౌరవపర్చకూడదు. అసలు నిరుద్యోగులమని నిరుత్సాహ పడకుండా సమాజానికి వాళ్ళ వంతు సాయం చేస్తున్నారు. మంచి చేసే వాళ్ళని జీవితంలో ఎవరైనా ఎప్పుడూ మరువకూడదు. వారిని ప్రభుత్వం గుర్తించి తగిన ఆదరణ, చేయూతనివ్వాలి. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రపంచానికి సేవ చేసే వారిని, అదికాక సూర్యుడు ఉదయించుక ముందే, సమాజాభివృద్ధికి, నిద్రలేపే పేపర్ బాయ్స్‌కి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. ఇంతేకాక విదేశీ మోజు... స్వదేశీ బూజు కథ చాలా బాగుంది. రియల్ స్టోరీలో ఆత్మవిశ్వాసంతో అంగవైకల్యాన్ని జయించి ముందడుగు చేస్తున్న వీరభద్రరావుకి తగినంత సాయం ప్రభుత్వం చేయగలదని ఆశిస్తాను. ప్రతి వికలాంగుడు కూడా ఇలా ధైర్యం చేసి ముందడుగు వేయాలని నా ఆశ. టూరిస్ట్ గైడ్ సదాశికోన చాలా బాగుంది.

– రేకా కృష్ణార్జునరావు,
మంగళగిరి, గుంటూరుజిల్లా





ముఖచిత్రం బాగుంది

నవంబర్ 2 ఆదివారం అనుబంధం ఎంతో శ్రద్ధ తీసుకొని ఎంతో ఆకర్షణీయంగా ముఖ చిత్రం ప్రచురించినందుకు మాకు ఎంతో ఆనందంగా వుంది. అంగవైకల్యంతో అందరినీ పోగొట్టుకుని, ఇంక నేను ఎలా బ్రతకగలనని... నిరాశా నిస్పృహతో బాధపడుతున్న వారికి... రియల్ స్టోరీలో ప్రచురించిన 'ముందడుగు' వ్యాసం పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ రాసిన తీరు... ఎంతోమందికి.. కొండంత అండగా ఉండి జీవితంలో ఒడుదుడుకులతో బాధపడకుండా ముందుకు సాగేటట్లుగా ఉంది. "విదేశీ మోజు... స్వదేశీ బూజు" కథ చాలా బాగుంది.

– కొప్పల కాశీవిశ్వేశ్వరరావు,
మర్రిపాలెం, విశాఖపట్టణం

మనలో మాట

కాలమా - కరుణించు!

ఆత్మీయతకు పర్యాయపదం - బంధం!

ఇందుకు - ఒకర్నొకరు తాడుతో కట్టుకోనక్కర్లేదు!

తాళ్లూముడులూ సమస్తం మనసులోనే పదిలంగా వుంటాయి!

బతికినంత కాలమూ ఆ తాడు తెగిపోదు! ఆ ముడివిడిపోదు!

- ఆ తాడు తెగిపోయినా ఆ ముడి విడిపోయినా అంతే సంగతులు! ఆ తప్పు ఎవరిదని అడక్కూడదు. అడిగినా సరైన సమాధానం దొరకదు!

అది సజావైన సమాధానం కానప్పుడు కారణాలు అడిగి ప్రయోజనం లేదు!

తప్పంతా 'కాలానికి' అంటగడతారు!

మాయదారి కాలమంటారు!

దిక్కుమాలిన కాలమంటారు!

కాలానికున్న గుణం ఇదేనంటారు!

ఒక అన్నా ఒక తమ్ముడు! చిన్నతనంలో వాళ్లిద్దరూ పెద్దమనసుతో వ్యవహరిస్తారు! ఒకరు తినే ముద్ద మరొకరికి పెడతారు. నువ్వు తిను అన్నా అని తమ్ముడంటే - నువ్వే తిను తమ్ముడూ అని అన్న అంటాడు!

ఆ ముచ్చట చూసి కన్నవాళ్ళు మురిసిపోతారు

ఆ అన్నదమ్ములిద్దరూ ఆజన్మాంతం అదే తీరులో ఐకమత్యంగా వుంటారని తలపోస్తారు! ఆ పిల్లలు పెరిగి పెద్దవాళ్ళవుతారు. పెద్దవుతున్న కొద్దీ వాళ్ళ ఐక్యతా రాగంలో అపశృతులు చోటు చేసుకుంటాయి. అచ్చుతప్పులు తగులుకుంటాయి. వాళ్లకి పెళ్ళిళ్ళు అయింతర్వాత వాటి స్థాయి పెరుగుతుంది. వాళ్ళ కథ పూర్తిగా అడ్డం తిరుగుతుంది!

అనుబంధం, ఆత్మీయత అంతా బూటకమనిపిస్తుంది!

ఈ బూటకం బురదలో బతుకుబండి కూరుకుపోతుంది!

స్నేహితులు-

దేవుడు ప్రసాదించిన అద్భుత వరాలనుకుంటాం! ఇంతమంది అండగా వున్నప్పుడు - కొండల్ని పిండి చేయలేమా అని డాబుసరి ఖబుర్లనేకం చెబుతుంటాం. స్నేహితుల బాగు కోసం మన చేతిలో వున్నది పెట్టుబడిగా పెట్టి ఖర్చయిపోతాం!

అప్పుడు - నువ్వేనేను అనబడే స్నేహితులు మనల్ని అడిగే మాట - ఎవర్నువ్వు?

ఇప్పుడు కూడా -

కాలాన్నే బండబూతులు తిట్టిపోస్తాం!

మీ బతుకుల్లో వెన్నెల కురిపించే పూచీ నాది! మీకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నేను సిద్ధంగా వున్నాను! మీ ఓటు నాకు వేసి నన్ను సింహాసనం ఎక్కించండి. మీ బతుకు బాగు చేసుకోండని హామీ ఇచ్చిన నాయకులు మనల్ని దగా చేసిన తప్పునుకూడా - కాలానికే అంటగడతాం!

కాలమా-

మా తప్పుల్నీ నేరాల్నీ మహాపాపాల్నీ నీనెత్తిన రుద్దుతున్నందుకు మమ్మల్ని క్షమించు! ఎప్పటిమాదిరే - ఇరవై నాలుగ్గంటల్లో ఒక రోజుని తయారు చేస్తుండు! సూర్యచంద్రుల్ని సజావుగా నడిపించు! రాత్రీ పగలు - వేళ ప్రకారం అందించు! మేము ఎట్లా అఘోరించినా - మమ్మల్ని అమ్మలా కరుణించి పుణ్యం కట్టుకో! ●

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం	. . . 4
ఓరా!	. . . 5
కవర్ స్టోరీ	. . . 6
జీవనశైలి	. . . 10
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
రియల్‌స్టోరీ	. . . 14
ఇంతిసంగతులు	. . . 16
ఆరోగ్యం	. . . 18
పుస్తక పరిచయం	. . . 20
కళాసాహితి	. . . 22
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...

మొదటికే మోసం
కథ ... 9



అంధుల కచేరి
రియల్‌స్టోరీ . . . 14, 15

(ప)రేషన్ కార్డులు -
క... కక్కసుదొడ్లు
కచేరి . . . 17



మరో కోనసీమ పర్యాటకులకు చిరునామా
టూరిస్ట్‌గైడ్ . . . 21

SPEAK ENGLISH FLUENTLY

తెలుగు తెలిస్తే చాలు...

మీరు ఇంట్లోనే ఉండి సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి!

5 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు మరి మీరూ...

స్టూడెంట్ అభిప్రాయం

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడలేకపోయేవాడిని. నాకు ఒక మిత్రుని సలహా లభించి కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ తెప్పించి చదివాను. కేవలం ఒక్క నెలరోజుల్లోనే చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలుగుతున్నాను. – జె.వి.రావు, విజయవాడ.

ఈ కోర్స్‌తో 25 గిఫ్ట్ పుస్తకాలు ఉచితం!

1. హిందీ స్పీకింగ్ కోర్సు 2. తమిళ్ స్పీకింగ్ కోర్సు 3. కన్నడ స్పీకింగ్ కోర్సు 4. మలయాళం స్పీకింగ్ కోర్సు 5. బెంగాలీ స్పీకింగ్ కోర్సు 6. మరాఠీ స్పీకింగ్ కోర్సు 7. పంజాబీ స్పీకింగ్ కోర్సు 8. గుజరాతీ స్పీకింగ్ కోర్సు 9. అరబిక్ స్పీకింగ్ కోర్సు 10. ఉర్దూ స్పీకింగ్ కోర్సు 11. ఒరియా స్పీకింగ్ కోర్సు 12. సాన్‌స్క్రిట్ స్పీకింగ్ కోర్సు. (12 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఇంగ్లీష్ డిక్షనరీ 2. వర్డ్ పవర్ 3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ 4. వెర్బ్స్ డిక్షనరీ 5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ. (5 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఈజీ మనీ ఎర్నింగ్ కోర్సు. 2. సీక్రెట్ మ్యాజిక్ కోర్సు. 3. జెంట్స్ స్మార్ట్‌నెస్ కోర్సు. 4. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోర్సు. 5. సక్సెస్‌ఫుల్ ఎగ్జామినేషన్ కోర్సు. 6. యోగా కోర్సు. 7. పా 'మిస్టరీ' కోర్సు. 8. కిచెన్ ట్రీట్‌మెంట్ కోర్సు. (8 ఇన్ 1 పాకెట్ సైజులో) *ఈ ఇంగ్లీష్ కోర్స్ తర్వాత మరో 4 నెలల కోర్సు కూడా ఉంది. ఈ కోర్సులు నియమిత నామమాత్రపు ఫీజుతో పంపుతాము. మీరు కావాలనుకుంటే పొందవచ్చు. తప్పకుండా తీసుకోవాలన్న నిబంధన లేదు.

ఈ కూపన్ పంపండి.

2673

K.V.R. B.Com., B.L., (Director)

KVR INSTITUTE

Award Winner

No.76, Habibullah Road, T.Nagar, Chennai - 17. Ph: 044 - 56107404

నాకు కె.వి.ఆర్.ఇంగ్లీష్‌కోర్స్ మరియు 25 గిఫ్ట్‌పుస్తకాలు వి.పి.పి. లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.150/-లు పైకం చెల్లించి తీసుకుంటాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్స్‌ను పంపుటకు వీలుపడదు)

Name: ....

Address: ....

....

.... Pin Code:

DIRECT COACHING CENTRES: ● CHENNAI: 56107404. ● NELLORE: 2342347.

కార్టూన్ కదంబం


'స్టే' ఇచ్చిన వాళ్లపై కూడా... "పరువు నష్టం" కేసు వేద్దామా?! మేడమ్!!
జర్నలిస్టుల అరెస్టు కేసులు
గంగాధర్..


ఎన్నికల అవతారాలు
రైతే కదా... దేశానికి వెన్నెముక..!!
రైతులకు కరెంట్ రాయితీలు
ఉద్యోగం పురుష లక్షణం బ్రదర్!!
FILE
నిరుద్యోగులకు 'డిఎస్సీ' తాయిలం
'దీపం' ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలె వదినా!!
మళ్లీ 'గ్యాస్' కనెక్షన్లు
ఇల్లే కదా..!! స్వర్గసీమ!!
పక్కా ఇళ్లు
పేదలకు పక్కా ఇళ్లు రేషన్ కార్డులు
గంగాధర్..

వివిధదేశాల పౌరుడు

ఆఫ్రికన్ దేశమైన టాంజానియాలో జన్మించిన రాయ్ అబ్రహం అనే ఇంగ్లాండ్ మేయర్‌ను అంతర్జాతీయ భారతీయుడు అనవచ్చుట! టాంజానియాలో స్థిరపడిన కేరళ దంపతులకు జన్మించిన రాయ్ కెన్యాలో చదువుకున్నాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోని చిల్టర్న్ జిల్లాలోని చెషమ్ అనే పట్టణానికి మేయర్‌గా ఎన్నికై అధికారం చలాయిస్తున్నాడు. ఇంగ్లాండ్‌లో తొలి ఆంగ్లేయేతర మేయర్ ఈయనే కావడం విశేషం. మొదట 1995లోనే ఆ జిల్లాకౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యాడట. లిబరల్ డెమొక్రాట్ పార్టీ సభ్యుడైన రాయ్ స్థానిక సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొనడంతో ముచ్చటపడిన ఆ పార్టీ నాయకత్వం అతన్నే మేయర్ అభ్యర్థిగా నెలబెట్టింది. ఇంగ్లాండ్‌లోని ఒక ప్రముఖ ఆర్థికసంస్థలో ఉన్నతాధికారిగా ఉద్యోగం చేస్తున్న రాయ్ రాజకీయాలను ప్రవృత్తిగా స్వీకరించి ప్రజాసేవ చేస్తున్నాడు. ఆఫ్రికన్ దేశంలో జన్మించిన ఈ భారతీయుడు ఉద్యోగం వెతుక్కుంటూనే ఇంగ్లాండ్ చేరాడు.

ఇదో తరహా ప్రకటన



ఆర్థికభారాలు రోజురోజుకూ పెరుగుతుండటంతో అనేక కార్పొరేట్ సంస్థలు కూడా తమ అవసరాలకు, ప్రచారానికి కొత్త మార్గాలు అన్వేషిస్తున్నాయి. ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రముఖ కొరియర్ సంస్థ తమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ కోసం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడానికి డబ్బు ఖర్చు చేయడం ఎందుకని కొత్తపద్ధతి కనిపెట్టింది. మార్కెటింగ్ మేనేజర్ మొదలు ఆఫీస్ బాయ్ వరకు ఐదు ఖాళీలు భర్తీ చేయడానికి తమ రశీదుల వెనుక ప్రకటనలు జారీచేసింది. ఖాతాదారులు డబ్బు చెల్లించినపుడు ఇచ్చే రశీదుల వెనుక ఖాళీల గురించి ప్రకటనలు ముద్రించడం ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసుకుందిట! డబ్బు ఖర్చు లేని ఈ కొత్త ఆలోచన బాగానే ఉంది కదూ!

ఓరా!



రాని రైలు కథ

రైల్వేశాఖ ఎంత విపరీతంగా ప్రవర్తిస్తుందో, ప్రయాణీకులను ఎంతగా విసిగిస్తుందో అందరికీ అనుభవమే. మహారాష్ట్రలోని రైల్వే అధికారులు ఈ విషయంలో మరింత ముందడుగు వేశారు. ఇటీవల పశ్చిమరైల్వే కొత్త టైంటేబుల్ విడుదల చేసింది. అందులో విరార్-దహాను మధ్య కొత్తగా ఒక రైలును నడుపుతున్నట్లు ప్రకటించింది. రైళ్ళ రాకపోకల సమయాన్ని కూడా ప్రచురించింది. ఈ విషయం తెలుసుకున్న రెండు ప్రాంతాల ప్రయాణీకులు రైల్వేశాఖ సహృదయాన్ని మెచ్చుకుంటూ రైల్వే స్టేషన్లలో రైలు కోసం ఎదురు చూడసాగారు. మొదటి రోజు రాలేదు, రెండో రోజూ రాలేదు, వారం రోజులు ఎదురు చూసినా టైంటేబుల్‌లో ప్రకటించిన రైలు జాడలేదు. దీంతో ఆగ్రహించిన స్థానిక ప్రయాణీకుల సంఘం అధ్యక్షుడు అధికారులను దీని గురించి నిలదీస్తే ఆయన తాపీగా అది ప్రస్తుతానికి టైంటేబుల్‌కే పరిమితం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేలోగా ఏరోజైనా పట్టాలెక్కవచ్చని చెప్పాడట! అదండీ రాని రైలు కథ!

సెంచరీ వీరులకు జపాన్‌లో గౌరవం

వందేళ్ళు నిండిన వృద్ధుల గౌరవార్థం జపాన్ ప్రభుత్వం జాతీయ సెలవు దినాన్ని ప్రకటించింది. ప్రస్తుతం జపాన్‌లో నూరేళ్ళు నిండి కూడా ఆయురారోగ్యాలతో వర్థిల్లుతున్నవారు 20 వేలకు పైగానే ఉన్నారట. అంతేకాక ప్రపంచంలోనే అత్యంత వయో వృద్ధులు మా దేశంలోనే ఉన్నారని కూడా జపాన్ సగర్వంగా చాటుకుంటోంది. జపాన్‌లో మహిళల సగటు ఆయుర్దాయం 85.2 సంవత్సరాలు కాగా, పురుషుల సగటు ఆయుర్దాయం 78.2 సంవత్సరాలుట. మన దేశంలో సగటు ఆయుర్దాయం ఎంతో తెలుసా? కేవలం 63 సంవత్సరాలు మాత్రమే.

✻ కె.నేతాజీ



స్వర్ణోత్సవాల లోగో



ఆడిటోరియం

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో స్వర్ణోత్సవ కాంతులు

వెనుకబడిన రాయలసీమ ప్రాంతవాసుల ఉన్నత విద్యకోసం అర్థ శతాబ్దం క్రితం నెలకొల్పిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఈ ఏడాది నవంబర్ 20వ తేదీన స్వర్ణోత్సవ సంబరాలను అట్టహాసంగా ప్రారంభించుకోబోతోంది. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదలు ఎందరో రాజకీయనాయకులు, ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు ఈ విశ్వవిద్యాలయం నుండి పట్టాలు పుచ్చుకున్నారు. 1954వ సంవత్సరం సెప్టెంబర్ 2న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. రాయలసీమవాసుల ఉన్నతవిద్యాతృష్ణ తీర్చడానికి విశ్వవిద్యాలయం స్థాపించాల్సిన అవసరముందన్న నాటి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన ఆలోచనతో తిరుమల కొండల దిగువన శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ రూపుదిద్దుకుంది.

వెయ్యి ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 16 శాఖలతో ప్రారంభమైన శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీ నేడు 56 విభాగాలతో, కొత్త కోర్సులతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇముడ్చుకుని ముందుకుసాగుతున్నది. రాయలసీమలోని కడప, చిత్తూరు జిల్లాలతోపాటు కోస్తాలోని నెల్లూరు జిల్లా పరిధిగా 150 డిగ్రీ, పిజి, వృత్తివిద్యా కోర్సుల కళాశాలలు ఎస్వి యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్నాయి. ఈనెల 20న జరిగే వర్సిటీ స్వర్ణోత్సవవేడుకలకు భారతరాష్ట్రపతి ఎపిజె అబ్దుల్‌కలాం ప్రధాన అతిధిగా రానున్నారు. రాష్ట్రపతి ఆగమనం కోసం యూనివర్శిటీ పూర్వ విద్యార్థి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రయత్నించారు. ఎందరో సైంటిస్టులను, డాక్టర్లను, ఐఎఎస్ అధికారులను, టీచర్లను, పరిశోధకులను, రాజకీయనాయకులను, పారిశ్రామికవేత్తలను, పాలనాదక్షులను అందిచటంలో ఎస్వియూనివర్సిటీ ముందున్నది. కరువు ప్రాంతంలో ఉన్నత విద్యకు అవకాశం కల్పించాలనే ఆలోచనే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు అనేక మంది రాష్ట్ర, జాతీయ స్థాయి రాజకీయ నాయకులకు ఉన్నతవిద్యా భిక్షను పెట్టింది. అంటార్కిటికా నుంచి అంతరిక్షం వరకు వివిధ రకాల అంశాల్లో ప్రత్యేక పరిశోధనలకు నెలవుగా మారింది. వాతావరణ అధ్యయనానికి సంబంధించి ప్రత్యేక కోఆర్డినేషన్ ప్రాజెక్టు నెలకొల్పి పరిశోధక విద్యార్థులకు ఇస్రో సహకారంతో ఉన్నతవిద్యను అందచేస్తూ వారి పరిశోధనలకు చేయూతనిస్తున్నది. యూనివర్సిటీకి వచ్చి చదువుకునే అవకాశం లేని వేలాది మంది విద్యార్థులకు డిగ్రీ నుంచి వృత్తి విద్యాకోర్సుల వరకు పని చేస్తూ చదువుకునేందుకు డైరెక్టరేట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విభాగం ఏర్పాటు చేశారు. ఇక్కడే ఉన్నతవిద్య అభ్యసించి ఇదే యూనివర్సిటీకి వైస్‌ఛాన్సలర్లుగా పనిచేసినవారూ ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ద్రవిడ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ అరుణాచలం, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పెద్ది రామచంద్రారెడ్డి, ఉపాధికల్పన శాఖమంత్రి బొజ్జల గోపాలక్రిష్ణారెడ్డి, మాజీ మంత్రి గాలి ముద్దు క్రిష్ణమనాయుడు, ముఖ్యమంత్రి చీఫ్



పరిపాలనా భవనం

పిఆర్ఒ ఎస్. విజయకుమార్, సమాచార, పౌరసంబంధాల విభాగం డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ ఇఒలు క్రిష్ణయ్య, రమేష్‌కుమార్ వంటి ప్రముఖులు ఎస్‌వియూనివర్సిటీ విద్యార్థులు కావటం విశేషం.

బోధించే కోర్సులు

ప్రారంభంలో రసాయన శాస్త్రం, భౌతికశాస్త్రం, అర్థశాస్త్రం, జువాలజీ విభాగాలు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం వైరాలజీ, ఎలక్ట్రానిక్స్ స్పేస్ అండ్ కమ్యూనికేషన్స్, బయోకెమిస్ట్రీ, కంప్యూటర్‌సైన్స్, హోంసైన్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎంసిఎ, ఎకనామిక్స్, సోషియాలజీ, జియాగ్రఫీ, పాపులేషన్ స్టడీస్, లైబ్రరీసైన్స్, ఆర్కియాలజీ, బయోటెక్నాలజీ, ఎంసిజె, సెరికల్చర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, తెలుగు, ఉర్దూ, హిస్టరీ, సైకాలజీ, ఇంగ్లీషు, కామర్స్, తమిళం, కెమిస్ట్రీ, ఫిలాసఫీ, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, జువాలజి, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, కెమికల్ ఇంజనీరింగ్ వంటి కోర్సులు అందిస్తున్నది. యూనివర్సిటీ పరిధిలో 6 ఇంజనీరింగ్ కళాశాలు, 2 బిఇడి కళాశాలలు, మూడు మేనేజ్‌మెంట్ కళాశాలలు ఉన్నాయి. ఈ ఏడాది నుంచి వర్సిటీ దూర విద్యావిభాగం ఆధ్వర్యంలో ఎంబిఎ, ఎంసిఎ, ఎంఎస్‌సి కంప్యూటర్‌సైన్స్ లాంటి పిజి కోర్సులతో పాటు డిప్లొమా ఇన్ పబ్లిక్ రిలేషన్స్, ఎంసిజె, ఐఆర్‌పిఎం లాంటి డిప్లొమా కోర్సులు ప్రవేశపెట్టనున్నారు.

2,500 మంది సిబ్బంది

శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో బోధనాంశాలు పెరిగేకొలదీ సిబ్బంది సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రస్తుతం 2,500 మంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. అధ్యాపకులు 230 మంది, రీడర్‌లు 129 మంది, ప్రొఫెసర్లు 194, పరిపాలనా విభాగం అధికారులు 36 మంది, సూపరింటెండెంట్‌లు 217, అసిస్టెంట్స్ 322, అటెండర్లు 530 మంది పని చేస్తున్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ వార్షిక బడ్జెట్ 30 కోట్ల రూపాయల పై మాటే.

మూడు లక్షల గ్రంథాలతో సెంట్రల్ లైబ్రరీ

యూనివర్సిటీ ప్రారంభించిన ఏడాది తరువాత 1955వ సంవత్సరంలో 6,700 పుస్తకాలతో తిరుమల-తిరుపతి దేవస్థానం నిర్వహణలో యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ప్రారంభమైంది. ఆ తరువాత 1964లో భారతరాష్ట్రపతి సర్వేపల్లి రాధక్రిష్ణన్ చేతుల మీదుగా స్వంత భవంతిలోకి మార్చబడింది. యూనివర్సిటీ మధ్యలో అన్ని విభాగాలకు అందుబాటులో ఉండేలా నిర్మించిన సెంట్రల్ లైబ్రరీలో ప్రస్తుతం 3,15,744

స్వర్ణోత్సవ వెలుగులో ముందుకు

ప్రొఫెసర్ మురళి

ఒక యూనివర్సిటీ పరిధిలోని కళాశాల్లో డిగ్రీచేసి, అదే సంస్థలో అధ్యాపకుడుగా, డిపార్టుమెంట్ అధిపతిగా, రెక్టార్‌గా, చివరకు యూనివర్సిటీలో అత్యున్నతంగా భావించే వైస్‌ఛాన్సలర్‌గా పని చేసే అవకాశం వస్తే అది మాటలకు అందని భావం. అలాంటి అరుదైన అవకాశాన్ని పొందిన వ్యక్తుల్లో ప్రస్తుత ఎస్‌వియూనివర్సిటీ 12వ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.మురళి ఒకరు. యూనివర్సిటీ పాలనా వ్యవహారాల్లో వైస్‌ఛాన్సలర్‌గా వచ్చేవారు ఒక్కొక్కరు ఒక్కోరకంగా తనదైన శైలిలో ముద్రవేసే క్రమంలో అడ్మిషన్లులో అవకతవకలు నివారించి, సెమిస్టర్ పద్ధతిని క్యాంపస్‌లో ప్రవేశపెట్టారు. స్వతహాగా మితభాషి అయిన వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ మురళితో స్వర్ణోత్సవ సంబరాల గురించి ప్రజాశక్తికి వెల్లడించిన అంశాలు :

❖ **శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థిగా, వైస్‌ఛాన్సలర్‌గా మీ మనో భావాలు?**

శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలోని ఎస్‌వి ఆర్ట్సు కళాశాల(తిరుపతి)లో బికాం చేసిన నాకు ఇదే యూనివర్సిటీలో అధ్యాపకుడిగా, ప్రొఫెసర్‌గా, రెక్టార్‌గా, వైస్‌ఛాన్సలర్‌గా పని చేసే అవకాశం కలగడం ఎంతో సంతోషాన్నిస్తోంది. యూనివర్సిటీలో అత్యున్నతంగా భావించే వైస్‌ఛాన్సలర్ పదవిలో అది స్వర్ణోత్సవ సంవత్సరంలో పని చేయటం చాలా ఆనందంగా వుంది.

❖ **స్వర్ణోత్సవాల సంవత్సరంలో విద్యార్థులకు మీరు ఇచ్చే పిలుపు?**

పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడగలిగే శక్తిసామర్థ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాల్సుంది. తీవ్రమైన పోటీని ఎదుర్కొని జీవితలక్ష్యాలను సాధించుకునే దిశగా విద్యార్థులు తయారు కావాలి. అందుకు అనుగుణంగానే ఎస్‌వియూనివర్సిటీ విద్యార్థులకు ప్రత్యేకంగా కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు స్పోకెన్ ఇంగ్లీషు, ఇంటర్నెట్ వినియోగంపై ప్రత్యేక కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. డైరెక్టర్ స్టూడెంట్ వెల్ఫేర్ దీనికి అనుగుణంగా కొత్త కోర్సులకు రూపకల్పన చేశారు.

❖ **నాడు -నేడు క్యాంపస్‌లో మీరు చూసిన మార్పు?**

యూనివర్సిటీ ఏర్పాటు చేసిన కొత్తలో విద్యార్థులు ఎన్ని సమస్యలున్నా, గొడవలు పడినా అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు వచ్చేవారు కాదు. నేడు విద్యార్థులు ప్రతి చిన్న విషయం వైస్‌ఛాన్సలర్‌తోనే నేరుగా మట్లాడాలంటారు. గతంలో విద్యార్థి నాయకులు సమస్యను లోతుగా అర్థంచేసుకుని దాని పరిష్కారం కోసం కృషిచేసేవారు. ఇప్పుడు సమస్యలను కూలంకషంగా అధ్యయనం చేసి పని చేసే విద్యార్థి నాయకులు కరువయ్యారు.

❖ **12వ వైస్‌ఛాన్సలర్‌గా వర్సిటీపాలనలో మీరు తెచ్చిన మార్పు?**

డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ అనే విభాగంలో అవకతవకలు నివారించేందుకు ఏర్పాటు చేసాము. దీని వల్ల సీట్ల కేటాయింపుల్లో గొడవలు జరగకుండా మెరిట్ ఆధారంగా అందరికి సీట్లు కేటాయింపు జరిపే అవకాశం ఏర్పడింది. అలాగే 2002-2003 విద్యాసంవత్సరం నుంచి పిజి కోర్సులతో పాటు వర్సిటీలోని అన్ని కోర్సులకు సెమిస్టర్ పద్ధతి ఏర్పాటు చేసాం. ఈ రెండు గతంలో లేవు.

❖ **ఆలిండియా వైస్‌ఛాన్సలర్స్ సమావేశం ఏర్పాటులో ఏదైనా ప్రత్యేకత ఉందా?**

స్వర్ణోత్సవ సంవత్సరంలో వర్సిటీలో జాతీయస్థాయి కార్యక్రమం ఏదైనా ఒకటి చేయాలనుకున్నాం. అందులో భాగంగా ఈ ఏడాది ఆలిండియా వైస్‌ఛాన్సలర్ సమావేశానికి ఆతిథ్యం ఇస్తామని తెలియజేయటంతో విసిల సమావేశం మన యూనివర్సిటీలో నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఈ సమావేశాన్ని ముంబాయిలో నిర్వహించారు.

❖ **స్వర్ణోత్సవ ఏర్పాట్లపై కొందరు వ్యక్తంచేస్తున్న అసంతృప్తికి మీ సమాధానం?**

స్వర్ణోత్సవాలను ఉపయోగించుకుని క్యాంపస్‌లో కొందరు ఏదో సాధించాలనుకుంటున్నారు. నేను మాత్రం అందర్నికలుపుకుని అందరి సహకారం తీసుకుని స్వర్ణోత్సవాలు జయప్రదం చేసేందుకు కృషిచేస్తున్నాను. అందులో భాగంగా నాన్‌టీచింగ్, టీచింగ్ సిబ్బందితో ప్రత్యేకసమావేశం ఏర్పాటు చేసాము, విద్యార్థులతోప్రత్యేక సమావేశం నిర్వహించి అందరూ భాగస్వాములు కావాలని కోరాము.

పుస్తకాలు, డాక్యుమెంట్స్, పరిశోధన పత్రాలు, మ్యాగజైన్స్, ఎన్‌సైక్లోపేడియా విభాగం ఉన్నాయి. సెంట్రల్ లైబ్రరీలో ప్రధానంగా అధ్యాపకులకు కావాల్సిన బోధనా గ్రంథాలు, పరిశోధక విద్యార్థులకు కావాల్సిన పరిశోధక గ్రంథాలు, మోడల్ ప్రశ్నాపత్రాలు, గైడ్‌లతో పాటు అనేక ప్రచురణ సంస్థలకు చెందిన రెఫరెన్స్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. యూనివర్శిటీ విద్యార్థులు బయటివారు మొత్తం కలిపి రోజుకు సుమారు 7 వేల మంది ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకుంటున్నారు. లైబ్రరీలో వివిధ కాలాలకు సంబంధించిన 530 పీరియాడికల్స్ వస్తుంటాయి. లైబ్రరీ సందర్శకులు ఇబ్బంది పడకుండా పుస్తకాలు చూసుకునేందుకు వీలుగా మొత్తం 12 విభాగాలుగా విడగొట్టారు.

హాస్టల్స్

శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీలో విద్య అభ్యసించే దూర ప్రాంతా విద్యార్థులు వర్సిటీలోనే ఉండేందుకు మహిళలకు, పురుషులకు కలిపి మొత్తం 12 బ్లాక్‌లు ఉన్నాయి. ఇందులో ప్రత్యేకంగా మహిళలకు నాలుగు, పురుషులకు ఎనిమిది వేరు, వేరుగా హాస్టల్ వసతి కల్పిస్తున్నారు. రెండు వేల రూపాయలు కాషన్ డిపాజిట్టు కట్టించుకుని మెస్, టివిరూం, ఇతర అన్ని సౌకర్యాలతో క్యాంపస్‌లోనే హాస్టల్ రూంలు ఉన్నాయి. ఇందులో స్కాలర్స్‌కి, పిజి విద్యార్థులకు, వృత్తి విద్యను అభ్యసించేవారికి అవకాశం కల్పిస్తారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా హాస్టల్స్ ఉన్నాయి.

కోపరేటివ్ కన్సుమ్యూమర్‌స్టోర్స్

ఎస్‌వి యూనివర్సిటీలోని టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా వినియోగదారుల సహకార సంస్థ క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. ఎస్‌వి యూనివర్సిటీతో పాటు 16 కిమీ పరిధిలో గల అగ్రికల్చర్ కళాశాల, వెటర్నరీ కళాశాల, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, మొదలైన వాటన్నింటికి హాస్టల్ సామాగ్రి సరఫరాలో అధికారిక వినియోగదారుల సహకార సంస్థగా ఎస్‌వియూ కన్స్యూమర్ కోపరేటివ్ సోసైటీ పని చేస్తున్నది.

హెల్త్ సెంటర్

యూనివర్సిటీ బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థిని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్యసేవలు అందించేందుకు ప్రత్యేక హెల్త్ సెంటర్, అనుభజ్ఞులైన వైద్యులు ఉన్నారు.



హెల్త్ సెంటర్‌కి ప్రత్యేక అంబులెన్స్ కూడా సమకూర్చారు.

శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్స్ వీరే

1.	శ్రీ ఎస్. గోవిందరాజులు, ఎంఎ, ఎల్‌ఎల్‌బి	1954-64
2.	శ్రీ డా॥ వి.సి వామనరావు, ఎంఎ, పిహెచ్‌డి	1964-69
3.	ప్రొ॥ డి.జగన్నాథరెడ్డి, ఎండి, ఎంసి	1969-75
4.	ప్రొ॥కె.సచ్చిదానందమూర్తి, ఎంఎ, పిహెచ్‌డి	1975-78
5.	ప్రొ॥ శాంతప్ప ఎంఎ, పిహెచ్‌డి	1978-80
6.	ప్రొ॥ ఎం.బి.రామశర్మ, ఎంఎ, పిహెచ్‌డి	1980-84
7.	ప్రొ॥ జివన్ రెడ్డి ఎంఎ, పిహెచ్‌డి	1984-87
8.	ప్రొ॥ ఎస్‌విజె లక్ష్మణ్ ఎంఎస్‌సి	1988-91
9.	ప్రొ॥ జయరామిరెడ్డి ఎంఎ	1991-94
10.	ప్రొ॥ రామమూర్తి, ఎంఎ	1994-97
11.	ప్రొ॥ ఇనాక్, ఎంఎ	1998-01
12.	ప్రొ॥ పి.మురళి, ఎంకాం,	2001.....

యూనివర్సిటీ ఆర్థిక వనరులు

1. ప్రభుత్వ గ్రాంట్స్
2. యుజిసి, వివిధ సంస్థల నుంచి గ్రాంట్స్
3. స్వంత ఆదాయ వనరులు

1979-80 సంవత్సరంలో బ్లాక్‌గ్రాంట్ నిర్ణయించి దీనిని 1984-85 వరకు రెండు శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఆ తరువాత బ్లాక్‌గ్రాంట్ ఇవ్వలేదు. రివిజన్ ఆఫ్ పేస్కేల్స్, డిఎ పెంచుతూ గ్రాంట్స్ మంజూరు చేసింది. బ్లాక్ గ్రాంట్ నిర్ణయించిన 1979-80 సంవత్సరాల్లో రిటైర్‌మెంట్లు లేవు. ప్రస్తుతం రిటైర్‌మెంట్లు ప్రారంభం కావటంతో ఏటా పెన్షన్ చెల్లింపులు పెరుగుతూ వస్తున్నాయి. తిరుమల - తిరుపతి దేవస్థానం కూడా ప్రతి సంవత్సరం 10 లక్షల రూపాయలు ప్రణాళికేతర వ్యయం కింద, ఐదు లక్షల రూపాయలు అభివృద్ధి నిధి కింద గ్రాంట్‌గా ఇస్తూ వస్తున్నది. 56 విభాగాలతో రెండు పిజి సెంటర్లు కడప, కావలితో కలిపి స్వంత ఆదాయ వనరులను సమకూర్చుకున్నది. యూనివర్సిటీకి ప్రధాన ఆదాయ వనరుగా పరీక్ష నిర్వహణ ఫీజులు, ట్యూషన్ ఫీజు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా వచ్చే చెల్లింపులు పేర్కొనవచ్చు. ఇటీవలే యూనివర్సిటీ విద్యా విధానంలో చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా సెల్ఫ్‌సపోర్టింగ్ కోర్సులు ప్రవేశపెట్టడటంతో ఆదాయవనరుల శాతం పెరిగింది. వర్సిటీకి వస్తున్న ఆదాయంలో 80 శాతం నిధులు జీతభత్యాలకు పోతుండగా 20 శాతం నిధులు యూనివర్సిటీ విద్యుత్‌బిల్లు, నీటి పన్ను, టెలిఫోన్‌చార్జీలు, ప్రయోగశాలల నిర్వహణ, వాహనాల నిర్వహణ ఖర్చుల కింద పోతున్నది. ●

కంప్యూటర్ సెంటర్

శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీలో అధునీకరణలో భాగంగా ప్రత్యేక కంప్యూటర్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు, పరిశోధకుల సౌకర్యార్థం ఇందులో సమాచారం రికార్డు చేసుకునే సౌకర్యం కూడా కల్పించారు. ఈ విభాగం ద్వారా పరిపాలనా, అకౌంట్స్ నిర్వహణ కూడా కంప్యూటరీకరించారు.

* వైదా ఈశ్వరరావు

మొదటికే మోసం

సమయం సాయంత్రం ఆరు గంటలు కావొస్తోంది.

నేను బజారుకు బయలుదేరుతుండగా నా చిన్ననాటి స్నేహితుడు శివరావు వచ్చాడు.

"ఏంటోయ్, శివరావు ఇలా దిగబడ్డావు" అన్నాను నేను.

"నీతో కొంచెం మాట్లాడవలసి వుండి వచ్చాను" అన్నాడు శివరావు.

''ఏంవోయ్ం, నేను అప్పుడప్పుడు చెబుతుంటాను కదా, నా ఫ్రెండ్ శివరావు ఫేంట్‌లో... అని నేను అంటుండగా.

"అబ్బా, ఊరుకోండి ఎప్పుడో ఎలిమెంటరీ స్కూలు విషయం ఇప్పుడెందుకు?" చిరాగ్గా అంది శ్రీమతి.

రెండు కప్పులతో టీ తెచ్చి ఇచ్చింది. నా శ్రీమతిని శివరావుకు పరిచయం చేశాను.

"చెప్పు శివరావు" అన్నాను.

"శివాలయం వీధిలో ఒకతను వచ్చి స్కీం పెట్టాడు. తొంభై రోజులలో మనం కట్టిన డబ్బు డబల్ అవుతుందట. అందులో నేను ఏజెంట్‌గా జాయనయ్యాను" అన్నాడు శివరావు.

"ఏంటి, శివరావు ఈ రోజులలో స్కీంలు గురించి, చిట్స్ అండ్ ఫైనాన్స్ గురించి నీకు తెలియదా? వాళ్ళు చేసే మోసాలు గురించి నీకు తెలియదా?" కొంచెం కటువుగా అన్నాను.

"లేదురా, అతను అలాంటి రకంలా నాకు అనిపించడం లేదు. నలుగురుతో కలిసి ఫొటో తీయించుకున్నాడు. వాళ్ళంతా తమిళనాడు ఎమ్.ఎల్.ఏ.లట. అంత ఎందుకు? అతను తీసుకున్న షాపుకు ఎవరైనా అయితే పదివేలు కంటే ఎక్కువ అడ్వాన్స్ ఇవ్వరు. ఇతను ఇరవై అయిదు వేలు ఇచ్చాడు" అన్నాడు శివరావు.

"నాకు మాత్రం అనుమానంగానే వుంది" అన్నాను నేను.

"స్కీం తొంభై రోజులలో అయిపోతుంది. ఇంత తక్కువలో మోసం చెయ్యగలరా?" అన్నాడు శివరావు.

శివరావు బాధపడతాడని అతనితో కలిసి ఆఫీసుకెళ్ళాను.

"రండిసార్ కూర్చోండి" అంటూ ఇద్దరికి చెరో కుర్చీ చూపించారు.

అక్కడ స్కీంలో చేరటానికి జనాలు తండోపతండాలుగా వున్నారు.

శివరావు అతనికి నన్ను పరిచయం చేశాడు.

అతను చాలా విషయాలు నాకు చెప్పాడు.

"అతను ఆ ఫొటోలో చూపించిన వాళ్ళు ఎమ్.ఎల్.ఏ.లో కాదో మనకెలా తెలుసు. అందులోను మన రాష్ట్రం వాళ్ళు కాదు" బయటకు వచ్చిన తరువాత శివరావుతో అన్నాను నేను.

"ఊరుకోరా, అన్నీ నీకు అనుమానాలే" కొంచెం కటువుగా అన్నాడు.

నెల రోజులు పోయిన తరువాత ఏ సంగతి చెబుతానని చెప్పి అక్కడ నుండి ఇంటికి బయలుదేరాను.

రెండు నెలలు వరకు శివరావు మళ్ళీ నాకు కన్పించలేదు.

"ఆ రోజు ఆదివారం ఇంట్లోనే వున్నాను.

"నువ్వు చెప్పింది కరక్టేరా" గాభరాగా వచ్చిన శివరావు అన్నాడు.

"ఏంటి, ఏమైంది?" అన్నాను నేను.

"సుమారు రెండు నెలల పదిహేను రోజులయింది. స్కీం నడిపే అతను పరారై పోయాడు" అన్నాడు శివరావు.

"నిజమేనా?" ఆశ్చర్యంగా అన్నాను నేను.

"నిజమే, షాపు ఓనరు దగ్గర ఏ నెలకానెల వడ్డీ కడతానని చెప్పి లక్ష రూపాయలు తీసుకున్నాడట. ఇక్కడే వుంటాడు కదా అని ఇచ్చాడట. ఓనరు లబో, దిబోమంటున్నాడు" అన్నాడు శివరావు.

శివరావుకు టీ ఇచ్చి, ఇలాంటివి ఎప్పుడూ నమ్మవద్దని ధైర్యంగా వుండమని ఇంటికి పంపాను. ●

✻ అంపశయ్య నవీన్

ఆ రోజు ఎప్పుడొస్తుంది ?



"ఉదయం పదకొండింటికొస్తానన్నావు.. ఇప్పుడు సాయంత్రం నాలుగవుతున్నది... ఇప్పుడా రావడం?"

"నన్నేం జెయ్యమంటావు ? ఇంట్లో ఉదయం పదింటికే బయల్దేరాను... మధ్యలో 'రాస్తారోకో' జరుగుతుందని నేనేమన్నా కలగన్నానా?"

"రాస్తారోకోనా? ఎందుకు? ఎవరు చేశారు?"

"రాస్తారోకో అంటే మామూలు రాస్తారోకో అనుకున్నావా ఏం? ఎంతమంది జనం... ఎంతగొడవ... ఎన్ని నినాదాలు... అదిరిపోయిందనుకో..."

"ఇంతకూ ఆ రాస్తారోకో ఎవరు చేశారు?"

"ఎవరంటే ఏమని చెప్పమంటావు? ఏదో ఒక రాజకీయ పార్టీయో, ఏదో ఒక కుల సంస్థో, మత సంస్థో చేసిన రాస్తారోకో కాదది... జనాన్ని బలవంతంగా తీసుకొచ్చి రాస్తారోకో నిర్వహించడం కూడా కాదు.. ఏదో ఒక సంస్థ ఆధ్వర్యంలో కాకుండా ప్రజలు తమంతట తాముగా ఆగ్రహోదగ్రులైపోయి ఈ రాస్తారోకో చేశారు".

"ఎందుకు చేశారో.. వాళ్ళనంతగా ఆగ్రహోదగ్రులను చేసిన అంశమేమిటో?"

"ఓ పోలీసాఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారట.... ఆ ట్రాన్స్‌ఫర్‌ను నిలిపెయ్యాలంటూ జనం మన నగరంలోని ప్రధాన రహదారిని దిగ్బంధనం చేసేశారు..."

"ఓ పోలీసాఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినందుకు రాస్తారోకో చేశారా? ఆర్‌యూ జోకింగ్"

"జోక్ చెయ్యడం లేదు... నిజమే చెబుతున్నాను.. ఓ లేడీ పోలీసాఫీసర్‌ను అకస్మాత్తుగా ట్రాన్స్‌ఫర్ చేశారట... ఆమె ఈ ఊరికొచ్చి రెన్నెల్లు కూడా కాలేదుట.... ఈ రెండు నెలల్లో ఆమె ప్రజల హృదయాలను ఎంతగా దోచుకున్నదో ఇవ్వాళ్ళ జరిగిన రాస్తారోకో చూస్తే అర్థమయింది."

"ఓ పోలీసాఫీసర్ ప్రజల హృదయాలను దోచుకుందంటే నాకు చాలా చిత్రంగా వుంది. పోలీసులంటేనే ప్రజలు అసహ్యించుకుంటారు... వాళ్ళకు సాధ్యమైనంత దూరంగా ఉండాలనుకుంటారు... వాళ్ళను కిరాతకులు, కర్కోటకులు అనుకుంటారు... పోలీసులంటేనే లంచగొండితనం, క్రౌర్యం, అధికార దురహంకారం మొదలైన వాటికి ప్రతిబింబాలనుకుంటారు. వాళ్ళు అమాయకులనూ, పేదవాళ్ళనూ హింసిస్తారనుకుంటారు. అట్లాంటి ఓ పోలీసాఫీసర్ను ట్రాన్స్‌ఫర్ చేస్తే ప్రజలు ఆ ట్రాన్స్‌ఫర్‌ను ఆపెయ్యాలని ఆందోళన చెయ్యడమంటే నమ్మశక్యంగా లేదు"

"నీకు నమ్మశక్యంగా లేదేమోగానీ ఆ దృశ్యాన్ని నేను నా కళ్ళతో చూశాను."

"ఆ పోలీసాఫీసర్ చేసిన ఘనకార్యమేమిటి?"

"ఆమె ఛార్జి తీసుకున్న మరుక్షణం నుండి మన నగరంలో చాలాకాలంగా పని చేస్తున్న సంఘ వ్యతిరేక శక్తుల వెంటపడింది. వీధి రౌడీలను, ముఖ్యంగా పేద వాళ్ళను వేధించి మామూళ్ళు వసూలు చేసుకొని బతికే రౌడీలందర్నీ ఊర్లో లేకుండా చేసింది. ఎంత డబ్బున్న వాడైనా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వాడిని వెంటనే తీసుకొచ్చి లాకప్‌లో పడేసింది... ఏ రాజకీయ నాయకుడికీ భయపడకుండా తన విధిని తాను నిర్వహించింది... అస్తవ్యస్తంగా ఉంటున్న ట్రాఫిక్‌ను క్రమంగా ఉండేట్టుగా చేసింది... ఆడపిల్లలను వేధించే రోడ్ రోమియోలు, ఈవ్‌టీజర్స్ గుండెల్లో సింహస్వప్నంగా మారిపోయింది.... దాంతో ఆడపిల్లలంతా హాయిగా కాలేజీలకు, షాపింగ్‌లకూ వెళ్ళగలిగారు. రెన్నెల్లలోనే ఒక్క పోలీసాఫీసర్ నాలుగు లక్షల జనాభా కలిగిన మన పట్టణాన్ని అదుపులో పెట్టగల్గిందంటే మామూలు విషయం కాదు.. ఎంతో మంది బడా బిజినెస్ పీపుల్, మాఫియా గ్యాంగ్‌లీడర్స్ ఆమెకు లంచమిచ్చి నోరుమూయించాలని ప్రయత్నించారట... కానీ ఆమె ఎవరి దగ్గరా ఒక్కపైసా కూడా లంచం తీసుకోకుండా తన డ్యూటీని తాను నిర్భయంగా నిర్వహించడంతో ఆమెను ట్రాన్స్‌ఫర్ చెయ్యకపోతే మేం ఈ ఊర్లో బతకలేమని మంత్రుల దగ్గరకు పరుగెత్తారట! దాంతో ఓ మంత్రిగారు ఆమె ట్రాన్స్‌ఫర్ కోసం పావుల్ని కదపడం మొదలెట్టాట్ట.. ఆమెకు ట్రాన్స్‌ఫర్ కాబోతున్నదన్న వార్త వెలువడగానే ప్రజలు ఆగ్రహోదగ్రులైపోయి ఇవ్వాళ రాస్తారోకో నిర్వహించారు. ఇసుకేస్తే రాలనంత జనం కదిలిరావడంతో రాజకీయ నాయకులందరి గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి... ఆమె ట్రాన్స్‌ఫర్ కోసం మేం ప్రయత్నించలేదంటే మేం ప్రయత్నించలేదని స్టేట్‌మెంట్లిచ్చారు..."

'చూశావా... ఒక్క ఆఫీసర్ చిత్తశుద్ధితో తన విధిని తాను నిర్భయంగా నిర్వహిస్తే ఎంత ఆరోగ్యకరమైన మార్పొచ్చిందో... అందరు ఆఫీసర్లు ఇలా ఎందుకుండరు? అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు ప్రభుత్వాధికారులు ఊడిగం చేసే దశకు మన అధికార యంత్రాంగం, అంటే మన బ్యూరోక్రసీ ఎందుకు దిగజారాలి? ప్రతి ఆఫీసర్ ఈ లేడీ పోలీసాఫీసర్‌లా నిర్భయంగా, నిష్పక్షపాతంగా పని చేసే వ్యవస్థ ఎప్పుడేర్పడుతుంది? ఇలాంటి వాళ్ళు అక్కడక్కడా అరుదుగా కనిపించడం కాకుండా అంతటా విరివిగా కనిపించే రోజు ఎప్పుడొస్తుంది?"

* యస్.గౌస్

కోతల రాయుడు

కండలు తిరిగిన శరీరంతో మల్ల యోధుడిలా కనిపిస్తాడు రాయుడు. కాని వట్టి పిరికిపంద. పిల్లుల్ని, బొద్దింకల్ని చూసి గజగజ వణికిపోతాడు. ప్రతి చిన్న విషయానికి విపరీతంగా భయపడతాడు. తన పిరికితనాన్ని, భయాన్ని కప్పిపుచ్చుకోవడానికి జనం ముందు ధైర్యవంతుడిలా నటిస్తాడు. తను గొప్ప బలశాలినని, ధీరుడినని, జనానికి చెప్పకుంటూ విపరీతంగా కోతలు కోస్తుంటాడు. కనిపించిన వారికల్లా తన గురించి లేనిపోని గొప్పలు చెప్పకుని మిడిసిపడుతుంటాడు.

ఒకనాడు రాయుడు మిత్రులతో కోతలు కోస్తూ 'నేను ఈ మధ్య ఓ పనిమీద రాజధానికి వెళ్లాను. అప్పుడు అక్కడ మల్లయుద్ధ పోటీలు జరుగుతున్నాయి. పోటీల్లో పాల్గొన్న వస్తాదులు చిన్న ఏనుగుల్లా బలిష్టంగా వున్నారు. మీలాంటి వారిని పూచికపుల్లని విరిచినట్టు విరిచేయగలరు. వారితో ఎంతో మంది పోరాడి గెలవలేక వెన్ను చూపారు. అట్లాంటి వస్తాదులతో హోరాహోరీగా పోరాడాను. చివరికి నేనే విజేతగా నిలిచాను. తరువాత పని పూర్తి చేసుకుని తిరిగి మన ఊరికి అడవి మార్గంగుండా వస్తుండగా భయంకరమైన సింహం ఒకటి నా మీద దాడి చేసింది. అయితే, కొండల్ని సైతం పిండి చేయగల నా సత్తా ముందు అది నిలువలేకపోయింది. దాన్ని ఒంటి చేత్తో చీమని నలిపినట్టు నలిపి అడవిలోకి తరిమేసాను. చూశారా! నా ప్రతాపం' అని చెప్తుండగా కళ్లకు గంతలు కట్టుకుని బక్కపల్చగా వున్న ఓ గజదొంగ అక్కడికి వచ్చాడు. అతను భీకరంగా హూంకరిస్తూ 'రేయ్! మీ వజ్రాల వుంగరాలు, మెళ్లో వున్న రత్నాల హారాలు, చేతులకున్న బంగారు కడియాలు... అన్నీ తీసి ఇలా ఇచ్చేయండి. లేదా మిమ్మల్నందరిని చంపి దోచుకుంటాను' కటువుగా అన్నాడు.

అంతే, మిత్రులంతా గజగజా వణుకుతూ రాయుడు చాటుకు వెళ్లి 'రాయుడూ, నువ్వే మమ్మల్నందరినీ రక్షించాలి. నువ్వే మా ఆభరణాలను కాపాడాలి. నువ్వు గొప్ప వస్తాదువని, బలశాలివని వస్తాదుల్ని ఒంటి చేత్తో ఓడించావని, సింహాన్ని చీమని నలిపినట్టు నలిపావని ఈ దొంగకి తెలియదు. వీడిని చితక్కొట్టు. కాళ్లు, చేతులు విరిచేసెయ్. దేహశుద్ధి చెయ్యి' అన్నారు ముక్తకంఠంతో.

అయితే, అప్పటికే దొంగని అతడి చేతిలోని కత్తిని చూసిన రాయుడు కనుగుడ్లు తేలేసి బిత్తర చూపులు చూడసాగాడు. అది గమనించిన మిత్రులు రాయుడ్ని దొంగతో పోరాడమని ముందుకు నెట్టారు. దాంతో భయపడిన రాయుడు కళ్లు తిరిగి మూర్ఛపోయాడు.

చాలా సేపటి తర్వాత కళ్లు తెరిచి చూస్తే... మంచంమీద పడుకుని వున్నాడు. చుట్టూ చేరిన మిత్రులు ఆతృతగా చూస్తున్నారు. వెంటనే రాయుడు 'ఎక్కడ ఆ దొంగ? వాడి వీపు చీరేస్తాను. కళ్లు పీకేస్తాను. వాడేడి?' అని అరవసాగాడు.

అప్పుడు మిత్రులు 'ఒరేయ్ రాయుడూ! నువ్వు బలిష్టంగా, దృఢంగా వున్నా నీలో ఇసుమంత ధైర్యం లేదు. నీ అధైర్యాన్ని, పిరికితనాన్ని కప్పిపుచ్చుకోడానికి అడ్డమైన కోతలు కోస్తున్నావు. బక్కపల్చగా వున్న దొంగని చూసి మూర్ఛపోయావు. మేము ఆ దొంగని బంధించి రక్షకభటులకు అప్పగించాం. ఇకనైనా ధీరుడినని, బలశాలినని కోతలు కోయడం మానుకో' అన్నారు.

ఇక అప్పటినుంచి రాయుడు కోతలు కోస్తే ఒట్టు.



క్విజ్ 82కి జవాబులు

1. ఆర్.కె.నారాయణ్ 2. ప్లేటో శిష్యుడు 3. అమెరికన్ పౌరుడు 4. సిమ్లా 5. శని 6. 24 7. ఎరుపు 8. 5 9. 70-84 10. సఫ్దర్ హాష్మి.

క్విజ్ 81కి సరైన సమాధానాలు రాసిన వారు :

ఎన్.మేఘన, కె.ఝాన్సీ 7వ తరగతి, విద్యాధరి హైస్కూల్, వాయిలాలపల్లి, కరీంనగర్. **జి.పరశురాములు, జి.కోటయ్య,** త్రిసుల్, మెదక్. **పాములపాటి బుచ్చయ్య,** 9వ తరగతి, నిడుబ్రోలు, గుంటూరు. **కె.విశ్వశాంతి,** 9వ తరగతి, పాత గాజువాక, విశాఖ. **ఎల్.పల్లవి,** 8వ తరగతి, **కీర్తి రాజేష్,** 10వ తరగతి, సనత్‌నగర్, పాతగాజువాక. **పెంటకోట అమర్ జయసింహ,** గవరపాలెం, అనకాపల్లె, విశాఖ.

కలం స్నేహం

పేరు: పి.మల్లిఖార్జునరావు
వయసు : 12 సం॥
చదువు : 7వతరగతి
హాబీలు : క్యారమ్స్, చెస్, క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి పేపరు చదవడం, అన్నయ్యతో ఆడుకోవడం.
పూర్తి చిరునామా : పి.మల్లిఖార్జునరావు, సన్నాఫ్ పి.సాంబమూర్తి, మల్లిఖార్జున కాలనీ, రాజాం.

పేరు: జి.రమణయ్య,
వయసు : 10 సం॥
చదువు : 4వ తరగతి
హాబీలు : పుస్తకపఠనం, షటిల్ ఆడడం.
పూర్తి చిరునామా : జి.రమణయ్య, 4వ తరగతి, సన్నాఫ్ రంగనాయకులు.జి, వాచస్పతి విద్యాలయం, యర్రగొండపాలెం, ప్రకాశం.

కలం స్నేహం చేయాలని వుందా!

మరి ఆలస్యం ఎందుకు? ఒక కార్డు తీసుకుని మీ పేరు, హాబీలు, చదువుతున్న తరగతి, పూర్తి అడ్రస్ రాయండి. ఇంకా... మీ ఫొటో కూడా అతికించి పోస్టు చేయండి...అంతే. మా చిరునామా : బాలనేస్తాలు, ప్రజాశక్తి, ప్లాట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

ఎన్ని కాకులు?

అక్బరు చక్రవర్తి ఒకనాడు బీర్బల్‌తో కలిసి షికారుకు బయలుదేరారు. కొంతదూరం వెళ్లేసరికి అక్కడ వారికి ఒక పెద్ద చెట్టు కనిపించింది. దానిమీద ఎన్నో కాకులు వాలివున్నాయి. 'కావు కావు'మని అరుస్తూ గోల చేస్తున్నాయి.

చక్రవర్తి బీర్బల్‌ని చూచి 'పండిట్‌జీ! ఈ చెట్టుమీద ఎన్ని కాకులు వున్నాయో లెక్కించి చెప్పండి. మీ పాండిత్యం ఎంత వుందో తెలుస్తుంది' అన్నారు.

బీర్బల్ ఒక్క నిముషము ఆ చెట్టువంక చూశాడు. ఏదో లెక్క వేస్తున్నట్టు నటించాడు. 'ప్రభూ! పూర్వం రుతుపర్ణుడనే మహారాజు ఎంత మహావృక్షానికైనా ఎన్ని ఆకులు, రెమ్మలు వున్నాయో చెప్పేవాడు. ఆ విద్యను నేనుకూడా సూక్ష్మంగా అభ్యసించాను. కాబట్టి ఈ కాకులను తేలికగా లెక్కపెట్టగలను. అవి అన్నీ కలిపి 5432 వున్నాయి' అని చెప్పాడు.

దానికి అక్బర్ 'అన్ని వున్నట్టు కనిపించడం లేదే' అన్నాడు.

'ప్రభూ! ఇది సంధ్యా సమయం. చెట్టుమీదికి చీకటి అలుముకుంటూ వస్తోంది. అందువలన మనం రేపు వద్దాం. చక్కగా కనపడతాయి' అన్నాడు బీర్బల్.

మరునాడు చక్రవర్తి, బీర్బల్ కొంచెం వెలుతురు వుండగానే వచ్చారు. వారికి పక్షులు నిన్నటికంటే ఎక్కువ వున్నట్లు కనిపించాయి.

'కాకులు నువ్వు చెప్పిన వాటికన్నా ఎక్కువగా వున్నట్టు కనిపించుచున్నాయే' అనడిగారు అక్బర్.

'అవును ప్రభూ! ఇతర ప్రాంతాలనుంచి చుట్టం చూపుగా వచ్చి వుండవచ్చు' అన్నాడు బీర్బల్.

అవన్నీ కచ్చితమైన జవాబులు కావని తెలిసినప్పటికీ.... ఏ ప్రశ్న అడిగినా తడుముకోకుండా జవాబు చెప్పే బీర్బల్ నేర్పు, చమత్కారము పాదుషాను ఆకట్టుకున్నాయి. వెంటనే బీర్బల్‌ను సత్కరించారు.

తెలివైన కాపూషిన్

పేరు విచిత్రంగా వున్నా కాపూషిన్ దక్షిణ అమెరికాలో నివసించే ఒక కోతి. కొంతమంది శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం కాపూషిన్ అత్యంత తెలివైన కోతి. సన్యాసుల తలమీద వుండే ప్రత్యేక టోపీలాగా దీని తలపై కూడా నల్లని వెంట్రుకలతో టోపీలాగా వుంటుంది. దీనిని కాపూష్ అంటారు. అందుకే ఈ కోతికి ఆ పేరు వచ్చింది. ఇవి ఎక్కువగా చెట్లపైనే వుంటాయి. ఇవి గింజలు, చిన్న బల్లులు, ఉడతల్ని కూడా తింటాయి. 5 నుంచి 30 కోతులు కలిసి గుంపుగా తిరుగుతుంటాయి.



చిన్నారి చిత్రకారులు



ఎస్.మాధురి, 3వ తరగతి,
చైతన్యపబ్లిక్‌స్కూల్,
భువనగిరి.

పి.శ్రీనివాస్, 8వ తరగతి,
విద్యానికేతన్ హైస్కూల్,
నెల్లూరు.

ఎస్. రమాదేవి,
3వ తరగతి,
ప్రగతి హైస్కూల్,
వలిగొండ.

ఎస్. శ్రీకాంత్, 9వ తరగతి,
ప్రగతి హైస్కూల్, మల్లేపల్లి,
నల్లగొండ.

క్విజ్-83

1. చంద్రగుప్త మౌర్యునికి సాయం చేసినది?
   ఎ. కౌటిల్యుడు బి. అశోకుడు
2. ఏ జంతువులో 13 గదుల హృదయం వుంది?
   ఎ. బొద్దింక బి. మెగాస్కోలిక్స్
3. రక్తాన్ని గురించిన అధ్యయనాన్ని ఏమంటారు?
   ఎ.న్యూరాలజీ బి. హెమటాలజీ
4. నవంబర్ 21వ తేదీ ప్రాధాన్యత ఏమిటి?
   ఎ. సివి రామన్ వర్ధంతి బి. టాల్‌స్టాయ్ జయంతి
5. ఒరిస్సా రాజధాని?
   ఎ. భువనేశ్వర్ బి. జైపూర్
6. పావురము దేనికి చిహ్నము?
   ఎ. విచారము బి. శాంతి
7. కబీర్ గొప్ప....?
   ఎ.కవి బి. రాజనీతిజ్ఞుడు
8. దాస్ కాపిటల్, కమ్యూనిస్టు మానిఫెస్టో రచించినదెవరు?
   ఎ.లెనిన్
   బి.కారల్‌మార్క్స్
9. మన రాష్ట్రంలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం గల ప్రదేశము?
   ఎ.శ్రీహరికోట
   బి.కాకినాడ
10. ఈ ఫొటోలోని వ్యక్తి పేరేమిటి?
   ఎ.చంద్రికా కుమారతుంగ
   బి.సిరిమావో బండారునాయకే

ఈ ఉత్తరం చదవడమెలా!

హాయ్! ఈ వారం మీ ముందుకు ఓ రహస్య ఉత్తరం వచ్చింది. ప్రత్యేకత 'ఏంటంటే... దానికి మాటలు వచ్చు. రాయడం కూడా వచ్చు. కావాలంటే చదవండి.

'ఏంటి నేస్తాలూ... నేనే రహస్య ఉత్తరాన్ని. బాగున్నారా? ఏంటి అంత ఆశ్చర్యంగా చూస్తున్నారు? భయమేం లేదు. నా మీద రాసిన అక్షరాలు తిరగబడి వున్నాయేంటా? అనుకుంటున్నారా! మరి అదే నా ప్రత్యేకత. ఆ అక్షరాలను చదవగలిగితే నా గురించి మీకు తెలిసినట్టే. 'అదెలాగబ్బా... మాకు రాదే' అనుకుంటున్నారా? మీకు చెప్పడానికే కదా వచ్చాను. ముందుగా మీరు ఒక స్తూపాకారపు గాజుకడ్డీని సంపాదించండి. ఆ... ఇహ దాన్ని ఉత్తరానికి దగ్గరగా అక్షరాలపై వుంచండి. వుంచారా? ఇప్పుడు ఆ ఉత్తరాన్ని చదవండి. 'హై! భలే వుందే!! అక్షరాలన్నీ చక్కగా, మామూలుగా వున్నాయి. ఇక ఎంచక్కా చదివేయొచ్చు' అనుకుంటున్నారా? అంతే... మీకూ రహస్య ఉత్తరం చదవడం వచ్చేసింది. మీరుకూడా ఇతరులకు అర్థంకాకుండా మీ మిత్రులకు మాత్రమే తెలిసేటట్టు ఉత్తరం రాయాలనుకుంటే అక్షరాలను తిరగేసి రాయండి. దాన్ని స్తూపాకారపు గాజుకడ్డీతో చదువుకోమని చెప్పండి. అంతే... బైబై.



* పొత్తూరి రాజేంద్రప్రసాద్ వర్మ

అర్థరాత్రి... రైల్వే స్టేషన్ నిశ్శబ్ధంగా ఉంది.

రైళ్ళకోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు సిమెంటు కుర్చీలపై కునికిపాట్లు పడుతున్నారు. దూరంగా నియాన్‌లైట్లు గుంటూరు అందాల్ని అందరికీ చూపిస్తున్నాయి.

ఓ మూల సిమెంటు బెంచీపై గంటా రామకృష్ణ కూర్చున్నాడు. అతని పక్కన చిన్న సంచి... పాత రేడియో... టైము ఎంతయిందో తెలియడం లేదు... పడుకుందామని మనసు చెబుతున్నా కళ్ళు సహకరించడం లేదు. పుట్టినప్పటి నుంచి లోకమంటే ఏమిటో తెలియని గుడ్డితనం.

అంధుల కచేరి

తన అంధత్వానికి మరో అంధురాలు కుమారి తోడైంది. జీవితాంతం ఇద్దరూ కలిసి బతకాలని నిశ్చయించుకున్నారు.

విశాఖ జిల్లా అనకాపల్లి రైల్వే స్టేషను అంధుల ప్రేమకు వేదికగా తయారైంది.

రైల్వే స్టేషన్‌లో రామకృష్ణ ప్రతిరోజు పాటలు పాడేవాడు. ఆ పాటల్లో మాధుర్యానికి అందరూ పరవశించేవారు "నీ గొంతులో ఘంటసాల ఉన్నాడురా!" అంటూ ప్రశంసించే శ్రోతల మాటలు రామకృష్ణలో కొండంత బలాన్ని ఇచ్చేవి.

'తనకు ఎవరూ లేరు... తను వంటరిని కాదు' అనిపించేది. కనిపించని కళ్ళు వర్షించే నీటిని అప్రయత్నంగా చేతులతో తుడుచుకునే వాడు. ఆ వెంటనే పాత సినిమాలో విషాదగీతం గొంతులో నుండి అలలు అలలుగా జాలువారేది. ఆ గొంతులో మార్దవం... చెప్పలేని ఆర్తి... ఆవేదన వినేవారిని కట్టి పడేసేది.

అలా విన్న పాట కుమారిని కూడా ఆకట్టుకొంది.

అనకాపల్లి సమీపంలో తుమ్మపాలెంకు చెందిన కుమారి కూడా పుట్టుగుడ్డి. పేదరికం, దారిద్ర్యం ఆమెను యాచనకు పురికొల్పాయి. పాటలు పాడుతూ భిక్షాటన చేసే కుమారి ఒకసారి అనుకోకుండా అనకాపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్ళింది.

అంధులతో కచేరి నిర్వహిస్తున్న రామకృష్ణ

రామకృష్ణ పాడుతుంటే దగ్గరికి వెళ్ళింది.

పాటంతా అయిపోయిన తర్వాత – "చాలా బాగా పాడావు... నీ గొంతు బాగుంది!" అంది.

"ఎవరమ్మా నువ్వు... నేనేం గొప్పవాడిని కాదు. పుట్టు గుడ్డోడిని. ఇలా పొట్ట పోసుకుంటున్నాను!" అన్నాడు.

అతని మాటలు కుమారి మనస్సుకి గుచ్చుకున్నాయి.

'ఈ మధుర గాయకుడు అంధుడా' అనుకుంది తన అంధత్వం గుర్తుకు వచ్చింది. మనసులోంచి దుఃఖం తన్నుకు వచ్చింది. సంచిలో నుంచి ఉదయం ఎవరో ఇచ్చిన రొట్టెను తీసి... "తిను నేనూ నీలాంటి దానినే. కానీ నీ అంత బాగా పాడలేను–" అంది కుమారి.

తర్వాత తన గురించి వివరాలన్నీ చెప్పింది. రామకృష్ణ కుటుంబ సంగతులన్నీ తెలుసుకుంది. ఇద్దరి జీవితాలు ఒకలాంటివే... ఇద్దరి తోవా ఒక దగ్గరికే అని తెలుసుకుంది. 'తనూ పాటలకు జత కలుస్తానని' చెప్పింది. వంటరితనంతో విషాధ గీతాలు ఆలపించే రామకృష్ణకు మంచి ఆలంబన దొరికినట్లయింది.

అప్పటి నుండి ఇద్దరూ యుగళగీతాలు ఆలపించడం మొదలు పెట్టారు. 'ఒకరికి ఒకరు' అంటూ జీవనయాత్ర ప్రారంభించారు. అంధుల జంట పాడే పాటలు అనకాపల్లి ప్రయాణీకులకు వీనుల విందు చేసేవి.

ఓ రోజు కుమారి – "మంగళగిరిలో నాకు తెలిసిన వాళ్ళు ఇద్దరున్నారు. వారికీ కళ్ళు కన్పించవు. కానీ మంచి వాద్యకారులు..." అంది.

"అయితే ఏమిటి?"

"మన పాటలు ఈ ప్రాంతానికే పరిమితం చేయడం నాకు నచ్చలేదు. వారిని కలుద్దాం... కొత్త ఆలోచనలు వస్తాయి..." అంది.

రామకృష్ణకు ఆసక్తి కలిగింది.

ఇద్దరు గుంటూరు బయలుదేరారు. అనకాపల్లి నుంచి తిరుపతి వెళ్ళే రైల్లో గుంటూరులో దిగారు. మంగళగిరి వెళ్ళాలని...

ఒంటిగంట అయినట్లు ఒక గంట కొట్టారు.

చలిగా ఉండటంతో రామకృష్ణ దుప్పటి తీసి కప్పుకున్నాడు.

గుంటూరు రైల్వే స్టేషన్ నిశ్శబ్దంగా ఉంది.

* * *

ఏదో రైలు వచ్చింది.

ప్రయాణీకుల్లో కదలిక వచ్చింది. వచ్చే వారు పోయేవారితో హడావుడి పెరిగింది. మాగన్నుగా

పడుకున్న రామకృష్ణ లేచాడు.

ఇంతలో దూరంగా కూనిరాగం వినిపించింది.

"పిల్లలూ దేముడూ చల్లనివారే... కల్లకపట మెరుగనీ కరుణామయులే..." ఆ పాట కుమారిదే.

ఇంతలో కుమారి వచ్చింది.

కర్రతో ఆమె చేస్తున్న చప్పుడు రామకృష్ణ గుర్తించాడు - "రా, కుమారీ! ఇంత ఆలస్యమైందేమి?" ప్రశ్నించాడు.

అతని ప్రశ్నకు సమాధానం చెప్పకుండా తడుముకుంటు సిమెంటు బెంచి మీద కూర్చుంది. "ఆకలి దంచేస్తుంది... ఇడ్లీలు... పూరీలే వున్నాయి. నీ దగ్గర నీళ్ళ బాటిలు ఉంది కదూ?" అంటు పొట్లం విప్పింది.

తడుముకుంటూ తినడం మొదలు పెట్టారు.

"ఇంతవరకూ ఎక్కడున్నావు?" మళ్ళీ ప్రశ్నించాడు.

"టిక్కెట్టు లేకుండా వెళుతున్నారని ఇద్దరు ఆడవాళ్ళను టిటి దించేశాడు... లబోదిబోమంటుంటే వాళ్ళ దగ్గరికి వెళ్ళాను... వాళ్ళు కూడా గుడ్డొళ్ళేనట..." కుమారి చెప్పింది.

చివరిమాట రామకృష్ణలో ఆసక్తిని రేకెత్తించాయి.

"సామర్లకోట నుంచి వస్తున్నారు... ఎవరూ లేని పేద వాళ్ళట..." కుమారి వివరించింది.

"కుమారీ! నువ్వు వాళ్ళిద్దర్నీ తీసుకురా... మనతో ఉంచుకుందాం... కలసే బతుకుదాం మనని మనం ఆదుకోకపోతే ఎవరు చూస్తారు... పద...."

కుమారి మళ్ళీ తడుముకుంటూ బయలుదేరింది. అరగంట తర్వాత బుజ్జి.. పాప అనే ఇద్దరు మహిళలతో తిరిగి వచ్చింది. రామకృష్ణ వారిని వివరాలు అడిగాడు.

"హైదరాబాద్‌లో అనాథ ఆశ్రమం ఉందని అంధుల్ని పోషిస్తారని ఎవరో చెప్పారు. అందుకే వెళుతున్నాం. అడుక్కోవడంపై విసుగు పుట్టింది" అన్నారు.

"మీరు ఎక్కడికీ వెళ్ళవద్దు.... కలో గంజో తాగి అందరం కలసే బతుకుదాం... పాటలు పాడటం పెద్ద కష్టం కాదు... సులభంగా నేర్చుకోవచ్చు" రామకృష్ణ కోరాడు. కుమారి బలవంతం చేసింది. బుజ్జి, పాపలకు తమ కుటుంబ సభ్యులతో కలిసి పోయినంత సంతోషం కలిగింది.

ఆ మర్నాడు వారందరూ మంగళగిరి చేరారు. అక్కడ ఆర్గాన్ వాయించే ధర్మభిక్షం... తబలా వాయించే గొంప దేముడులను కలుసుకున్నారు. వారిద్దరు కూడా పుట్టుకతోనే అంధులు ఎవరి బతుకులు వారు బతుకుతున్న అంధులంతా కలిసి బతకాలని ధృడ నిశ్చయానికి వచ్చారు. ఒక బృందంగా ఏర్పడ్డారు. సంగీత విభావరి నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు.

కొత్తగా 'అంధుల కచేరి' ఏర్పడింది.

* * *

ఆరుగురు అంధులతో ఏర్పడిన 'అంధుల కచేరి'కి రామకృష్ణ స్నేహితుడు కట్టా కృష్ణమూర్తి కన్వీనర్‌గా కుదిరాడు. కృష్ణమూర్తికి అన్ని అవయవాలు, ముఖ్యంగా చూపు సరిగా ఉండటంతో ఈ బృందాన్ని నడిపించే సారథి అయ్యాడు.

"నీలి మేఘాలలో... గాలి కెరటాలలో"... "పయనించే ఓ చిలుకా"... "నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని"... "ఈ జీవన తరంగాలలో..." "గున్నమామిడీ కొమ్మ మీద..." "ఆలయాన వెలసిన" "కారులో షికారు కెళ్ళే పాలబుగ్గల పసిడీదానా" అంటు పాత మధుర గీతాలను ఈ బృందం ఆలపిస్తుంటే శ్రోతలు మైమరచి వింటున్నారు.

రామకృష్ణ, కుమారి, పాప, వరుసగా పాటలు పాడుతుంటారు. బుజ్జి కంజిర వాయిస్తుంది. దేవభిక్షం చేతితో పని చేసే ఆర్గాన్‌తో సంగీతాన్ని పలికిస్తుంటాడు. దేవుడు లయబద్ధంగా తబలా కొడుతుంటాడు. దీంతో సంగీతం ఏరులై ప్రవహిస్తుంది.

విశాఖజిల్లా నుంచి ప్రకాశం జిల్లా వరకూ వీరి ప్రదర్శనలు ఏర్పాటవుతున్నాయి. గ్రామ దేవతల పండగలు, వినాయక చవితి, దసరా నవరాత్రుల సమయంలో రాత్రిపూట వీరి కచేరీలు ఏర్పాటు చేస్తున్నారు. ఇంతవరకూ ఈ బృందం రెండు వందల ప్రదర్శనలు ఇచ్చింది. ఒక కచేరికి కేవలం నాలుగు వందలు మాత్రం ఆశించే ఈ బృందానికి ఎక్కడబడితే అక్కడ స్వాగత సత్కారాలు లభిస్తున్నాయి. అందరూ అంధులే అయినందున వీరి ప్రదర్శనలు తిలకించడానికి ప్రత్యేకంగా చాలా మంది హాజరవుతున్నారు. ఆర్గనైజరుగా కృష్ణమూర్తి వీరికి అవకాశాలు కల్పిస్తూ గ్రామాలు తిప్పిస్తుంటాడు.



ఆర్గాన్ వాయిస్తున్న ధర్మభిక్షం తబలా వాయిస్తున్న దేముడు

ఒకప్పుడు రైల్వే ప్లాటుఫారాల మీద పాటలు పాడుతూ యాచకులుగా బతికిన వీరి పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చింది. వీరి దశ తిరిగింది. ఎంతోమందికి ఆదర్శప్రాయంగా ఈ బృందం నిలిచింది.

* * *

అనకాపల్లి

గణపతి నవరాత్రి ఉత్సవాలకు అంధుల కచేరి ఏర్పాటు చేశారు. కొత్తగా నిర్మించిన వేదికపైన రామకృష్ణ బృందం ఆశీనులయ్యారు. తమ తమ వాద్య పరికరాలను తీసుకుని సంగీత విభావరికి సిద్ధపడ్డారు.

రామకృష్ణ మనసు ఎంతో ఉద్వేగానికి లోనైంది.

తను పుట్టి పెరిగిన ఊరు... తనను ఆదరించిన రైల్వే స్టేషన్ ప్రయాణికులు... రోజూ సందర్శించిన ప్రాంతం... అక్కడ కొత్తగా కచేరి చేయడం ఎంతో ఆనందంగా ఉంది.

చుట్టుపక్కల గ్రామాల నుంచి ఎంతోమంది వచ్చారు. పుట్టుకతో చూపులేని వారు 'పాటలు ఎలా పాడతారు' అన్న ఆసక్తితో మరింతమంది హాజరయ్యారు. కచేరి ప్రారంభమైంది.

రామకృష్ణ పాటలు అందుకున్నాడు. ఒకోపాట అతని గొంతులో నుంచి ప్రవాహం మాదిరిగా వస్తోంది. మృదుమధురమైన కంఠంలోంచి జాలువారిన సంగీత ప్రపంచంలో ఉబ్బి తబ్బిబ్బు అయిపోయారు. కొన్ని పాటలను కోరిమరీ పాడించుకున్నారు. ఒకో పాట ముగిసిన వెంటనే కరతాళ ధ్వనులు మిన్ను ముదుతున్నాయి.

అక్కడికి వచ్చిన యువకులు అప్పటికప్పుడు ఉత్సాహం చూపించారు. వచ్చిన వారి నుంచి డబ్బులు వసూలు చేశారు. అయిదు, పది రూపాయలతో దండగా గుచ్చారు. పెద్దపూలదండ మాదిరిగా తయారైంది.

యువకులు నిర్వాహకులు వేదికను ఎక్కి నోట్ల దండ మెడలో వేసి రామకృష్ణను అభినందించారు. శ్రోతలు చప్పట్లతో తమ అభినందనలు తెలియజేశారు.

మెదట రామకృష్ణకు విషయం తెలియలేదు. మిగిలిన వాయిద్య బృందానికి ఏమి జరుగుతుందో కనిపించడం లేదు. ఏదో జరుగుతోందని వారి మనసులో వూహాచిత్రం రూపుదిద్దుకొంటోంది.

"రామకృష్ణ గారికి మా గ్రామస్తుల చిరుకానుక. అంధత్వం శాపం కాదని నిరూపించారు. గాన గంధర్వులుగా తయారయ్యారు. ఈ బృందం ఇంకా అభివృద్ధి చెందాలి..." ఆర్గనైజర్ చెప్పాడు.

కచేరి బృందానికి కాస్త అర్థం అయింది.

ధర్మభిక్షం తన ఆర్గాన్‌లో రకరకాల రాగాలను పలికించాడు. దేముడు అయిదు నిమిషాలు నిర్విరామంగా తబలా వాయించాడు.

ప్రేక్షకుల నుంచి మళ్ళీ చప్పట్లు. అప్పుడు రామకృష్ణ మైకు అందుకున్నాడు.

"మీ అభిమానం మరువలేనిది. అంధులమైనా మాలోని కళను ఆరాధించారు. అభినందించారు. మీరిచ్చిన ఈ దండ విలువ ఎంత ఉంటుందో నాకు తెలియదు. నా దృష్టిలో దీనికి విలువ కట్టలేము. ఇది మా అందరికీ చెందుతుంది. మా కళ్ళతో మిమ్మల్ని చూడలేము. కాని హృదయంలో మీ ప్రేమను కొలవగలము. మాకు కళ్ళు వచ్చి ఈ ప్రపంచాన్ని రంగుల్ని... అందాల్ని చూసినంత ఆనందంగా ఉంది. మీ ప్రేమతో మాకు కొత్త ప్రపంచాన్ని చూపించారు.." రామకృష్ణ గొంతు పూడుకుపోయింది. మరి మాట్లాడలేకపోయాడు... మూతబడ్డ కళ్ళలోంచి బొటబొట నీళ్ళు ఉబికాయి.

ప్రేక్షకులు మరోసారి చప్పట్లతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు.

●



బోర్డులు తిప్పకండి!

'రామాపురానికి దారి' అనే బోర్డు తగిలించిన చోటనే వుంటుంది గానీ - రామాపురానికి ఎప్పుడూ వెళ్ళదుగాక వెళ్ళదు!

రామాపురానికి వెళ్ళకపోయినా - ఆ ఊరికి దారిమాత్రం చాలా కరెక్టుగా చూపిస్తుంది!

ఆ బోర్డే అక్కడ లేకపోతే -

రామాపురానికి దారెటని నలుగుర్నీ అడగాలి!

అదృష్టం బావుంటే నలుగురూ ఒకేదిక్కు చూపిస్తారు!

ఆ దిక్కు నడిచి రామాపురం చేరుకుంటాం!

ఖర్మకాలిపోతే-

నలుగురూ నాలుగు దిక్కులు చూపిస్తారు. ఏ దిక్కు కరెక్టో తెలీదు. ఏ దిక్కు వెడితే ఏ పురం చేరుకుంటామో అస్సలు తెలీదు. నలుగుర్లో ఒకడు మనకి వినయంగా కనిపిస్తాడు. అతని మాట వరస మనకి బాగా నచ్చుతుంది. ఆ దిక్కే కరెక్టు దిక్కనిపిస్తుంది!

అంచేత -

అతను చూపించిన దిక్కు ఆశగా నడుస్తాం! ఎంత నడిచినా రామాపురం మనకి తగలదు! ఎవర్నయినా అడుగుదామంటే మానవ మాత్రుడు కనిపించడు. వెనక్కి వెళ్ళిపోదామంటే మనసొప్పదు.

అప్పుడు మనకి దేవుడే దిక్కవుతాడు!

ఈ కష్టాలను తొలిగించేందుకు బోర్డులుంటాయి. ఎటు నడిస్తే ఏ ఊరు వస్తుందీ... ఆ ఊరు అక్కడికి ఎంత దూరంలో వుంది వగైరా సమాచారం యావత్తు బోర్డుల వల్ల మనకి తెలుస్తాయి!

ఈ బోర్డుల గొడవ అనాదిగా వస్తూనే వుంది!

సినీమాల్లో పతాక సన్నివేశాల్లో విలన్లు బోర్డులు తిప్పేస్తారు. రామాపురం ఇటు అనే బోర్డుని అటు తిప్పేస్తే క్లైమాక్సే! అటువెడితే ఏదో దిక్కుమాలిన ఊరు తగుల్తుందేగాని - రామాపురం చచ్చినా రాదు! బోర్డంటూ ఒకటి ఉన్నందుకు - దానిమీద కథ నడపడం సినీమా రూలు! వదిలేయండి!

ఇంట్లో ఇల్లాలు కూడా రామాపురం బోర్డులాటి మనిషేనని ఒక కవయిత్రి మొన్నా మధ్య కవిత్వం చదివింది. పాయింటు బావుందని మురిసిపోయేను. పోలిక హుందాగా లేదని కొంచెం బాధపడ్డాను. ఆమె ఇల్లువిడిచి బయటకు రాదు. వచ్చేందుకు టైముండదు. వంటపని, ఇంటి పని చేయాలి. పిల్లల్ని శ్రద్ధగా చూసుకోవాలి. చదివించాలి. ఆడించాలి. బుజ్జగించాలి. అప్పుడప్పుడు మందలించాలి. పరిస్థితిని బట్టి ప్రోత్సహించాలి!

పిల్లలన్న తర్వాత నవాలక్ష గొడవలుంటాయి. ఇన్ని పనుల్లో సతమతమవుతున్న ఇల్లాలికి రామాపురం బోర్డు అని బిరుదిచ్చినందుకు - అది హోదాకి తగ్గట్టు లేదని మనస్సు కొంచెం చివుక్కుమన్నా - ఊరికి సరైన మార్గం చూపించే ఏకైక సాధనం ఆ బోర్డే సుమా అని నొక్కి చెప్పినప్పుడు మాత్రం మంచి పాయింటేనని మురిసిపోయేను. సవాలక్ష గొడవల్లో మెదడు పాడు చేసుకుని ఇంటికి వస్తాడు మగాడు. అతని మానసిక పరిస్థితిని మొదట అంచనా వేస్తుంది ఇల్లాలు. ఏ ఏ ఇబ్బందులు అతన్ని చిరాకు పెడుతున్నాయో - అతన్ని మాటల్లో పెట్టి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. చక్కటి తేనీరు వేడివేడిగా ఇస్తుంది. ఆపైన అసలు సంగతి అడుగుతుంది!

వినేందుకు మనిషి దొరికిందనే నెపంతో అతడు సమస్తమైన సమస్యలూ వివరంగా చెబుతాడు. చెప్పి బరువు దించుకున్నందుకు ఉపశమనం పొందుతాడు. అదుగో అప్పుడు ఆమె అతను చేపట్టవలసిన తక్షణ కర్తవ్యమేమిటో చెబుతుంది. అందుకే కొన్ని కొన్ని సందర్భాలలో నీకు నీ భార్యే సరైన మంత్రి సుమా అని పెద్దలు శాస్త్రాల్లో రాసి పెట్టేరు. ఆడదేమిటి నాకు చెప్పడమేమిటనుకుంటే - ఆ మానవుడికి రామాపురానికి వెళ్ళేందుకు మార్గమే కనిపించదు!

అప్పుడప్పుడు శ్రీ భర్తగారే తన చేతుల్తో భార్య గొంతు నొక్కుతాడు. బోడి సలహాలివ్వద్దని మండిపడతాడు. ఆడవాళ్ళ మాటవిని బాగుపడిన మగాడు మహిలో లేడని పద్యం చదువుతాడు. నోరుమూసుకోమని ఆర్డరు వేస్తాడు. మగధీరుడనే అహంకారంతో రెచ్చిపోతాడు. అప్పుడు రామాపురం బోర్డు పరిస్థితి తారుమారవుతుంది!

సినీమాల్లో విలన్లు బోర్డుని తప్పుడు మార్గం వేపు తిప్పినట్టు - తన చేతుల్తో తానే బోర్డుని ఇష్టమొచ్చిన దిక్కువేపు తిప్పుతాడు. ఆ దిక్కే కరెక్టు దిక్కని నమ్ముతాడు. ఆ దారినే నడుస్తాడు. ముళ్ళబాట ఎదురవుతాయి. గోతుల్లో పడతాడు. కొండలెక్కి జారతాడు. పట్టుతప్పి పడిపోతాడు. అడవిలో అక్కడ క్రూర మృగాలు ఆకల్తో అతని మీదకు దూకుతాయి. అయ్యోదారి తప్పేనని అప్పుడనుకుంటాడు. బోర్డు తిప్పి నెత్తిమీదకు తెచ్చుకున్నందుకు బాధపడతాడు. ముందుకు వెళ్ళాలంటే దారిలేదు. వెనక్కి తిరిగిపోదామనుకుంటే - మళ్ళీ అన్ని అవస్థలూ అనుభవించాలి!

అంచేత -

అగమ్య గమ్యం వేపు నడుస్తూ నాకేది దారి భగవాన్ అని పొలికేక పెట్టాల్సిందే! ఇన్ని గొడవలున్నాయి గనకనే బోర్డులు తిప్పకు నాయనా అని మగమారాజులకు పెద్దలు సుద్దులు చెప్పేరు! అసలు పాయింటు అర్థమయ్యేలా చెప్పేననుకుంటున్నాను! ●

(ప)రేషన్ కార్డులు క... కక్కసుదొడ్లు

రాం దాసు తెగ హడావుడి పడిపోతున్నాడు – జనాలను అతని అనుచరులు వూరికే అదిలిస్తున్నారు. ఈ మధ్యనే రాందాసు కాస్తంత పచ్చపచ్చగా వికసించి పూరాగా 'పచ్చ' బడిపోయాడు. చేస్తున్న వ్యవసాయం గట్రా మూలకు నూకేసి ఏకంగా 'ప్రజాసమస్యల' మీదికి ఎగబడి పోయాడు. ఎక్కడా గుంపు కనిపించినా అక్కడ బండాపి సూచనలు... కుశలాలతో కుదిపేస్తున్నాడు. డొక్కు సైకిల్‌పై తోటకాడికి పోయే రాందాసు హీరోహోండా ఘటఘటలాడించి రెండేండ్లలో 'క్వాలిస్' స్టీరింగ్ అంది పుచ్చుకుని రాందాసుగారయ్యాడు. మనిషి మాటలు నేర్చా... వాక్చాతుర్యం కూడా బాగా పెరిగింది!

"మారాజు... అదృష్టవంతుడు... చూస్తుండగానే రెండు బ్రాంది దుకాణాలు... దానికి పాతిక బెల్టు షాపులు... లచ్చనంగా కూడేసుకుంటున్నాడు.... పెజల కోసం ఎపుడంటే అపుడు పాణాలిచ్చేస్తాడు. మారాజు..!" యాద్గిరి మటమట లాడిపోయాడు.

ఇంతకూ విషయం చాలా విచిత్రంగా వుంది. రావి చెట్టు కుడి పక్క సందు చివర్లో సావిడి వుందిగదా... అదుగో... అక్కడ వుందో అసలు కట్టడం! అబ్బో... దాన్ని రాందాసుగారే కట్టించినారు. బయటి నుండి వెండిలా తళతళా మెరిసిపోతుంది. లోపల సరేసరి... మిలమిల! అది ఆ వూరి ప్రజల కోసం కట్టించిన కక్కసు దొడ్డిమరి! అబ్బో!

ఇవ్వాల్టి వింతేవిటంటే రాందాసు పక్కూరి నుండి ఫొటోగ్రాఫర్ని పట్టుకొచ్చినాడు. ఊర్లో జనాల్ని ఒక్కొక్కరినే పిలిపించి 'పాయికానా' ముందు నుంచోబెట్టి ఫొటోలు తీయించి, ఫారాల మీద సంతకాలు... వేలి ముద్రలు గుద్దించేస్తున్నాడు. అదన్నమాట అసలు సంగతి!

"మతలబేందిరా... ఆ ఫొటోలు... ఫారాలు.. సంతకాలెందుకో?" జక్కులోడు బుర్రగోక్కుంటూ అయోమయంగా అడిగాడు.

* * *

అర్ధరాత్రి దబదబ తలుపుమీద చప్పుడయ్యే సరికి జక్కులోడికి మెలుకువ వచ్చింది. దొంగలా అని అనుమానం కూడా వచ్చింది! దొంగలైతే తలుపులు బాదరు గదా!

"తలుపు తియ్యరా... అవతలింకా చాలా పనుంది!" అది రాందాసుగారి గొంతే! జక్కులోడు లైటేసి తలుపు తీశాడు. రాందాసు, అనుచర బృందం మొహాల నిండా నవ్వు పూసుకుని నిలబడ్డారు.

"జక్కులోడా... జల్ది... దీనిమీద సంతకాలు గిలికెయ్!"

"ఎందుకో!" అయోమయంగా అడిగాడు జక్కులోడు.

"ఓర్నీ... మన బాబుగారు కోటివరాలు పతకం తిరపతి సభలో ప్రకటించాడు గదా! అధికారుల అలసత్వం వల్లనే ఆరేడు నెల్లు ఆలస్యం అయి పోయినాయి. అదీగాక ఇప్పుడవి వెంటనే అమలు చేయకపోతే బాబుగారికి అస్సలు నిద్రపట్టి చావడం లేదు. అదీగాక మన 'స్వర్ణాంధ్ర' సాధన కోసం రోజుకు పద్దెనిమిది గంటలు పని చేసే మన నాయకుడికి ఆ మాత్రం నిద్రకూడా పట్టకుండా చేయడం ఏం బావుంటుంది. చెప్పు...

ఓ అరగంట రాందాసు చెప్తున్న మాటలు వింటుంటే జక్కులోడికి ముందు చిర్రెత్తుకొచ్చింది. తర్వాత నిద్ర... ఆవులింతలు వెంటపడ్డాయి!

"ఊర్కే పండుకున్నోడ్ని లేపి వూదరకు తగులుకున్నరుగానీ... ఏంటో మాకు మాత్రం నిద్దర్లు రావా... పోనక్కర్లేదా?" మటమటలాడాడు జక్కులోడు.

"ఈ పాతికలక్షల రేషన్ కార్డులు మీకు పంచకుండా నాకెట్లా నిద్రపడుతుందీ – అందుకే ఇక్కడ సంతకం గిలికెయ్... రేపు 'మన ఆఫీసు'కు వచ్చి కార్డు పట్కపో!

జక్కులోడి కంతా మాయగా తోచింది. అసలు ముందు తీసుకున్న కార్డునే అది బోగస్సనీ... తనకో బుర్రుందనీ.. కరంటుందనీ... ఏనాడో వూడబీక్కబోయిరి. దానికోసవని పనులన్ని మానుకుని పడిపడి తిరిగినా తన మొఖం వంక చూసిన వాడు కూడా లేకపాయిరి! ప్రతి వోడూ 'కార్డు' అంటే కసిరి కసిరి ఆమడదూరం నెట్టిరి – మరి... మరిపుడిదేందీ?

"అదికాదు రాందాసుగారూ... కార్డు అంటున్నారు... మరి దానికి 'గ్రామ సభ'లనీ... దాన్లో మహాపేదలు... పేదలు... జన్మాంతం పేదలనీ... వెలుగు సర్వేలనీ చీకటి మూలలనీ... ఏదేదో టముకు వేయించినారు గదా... మరి మీరేంటి ఇట్లా అర్ధరాత్తిరి తగులుకుని తిరుగుతున్నారు... "జక్కులోడు గందరగోళంగా అడిగాడు. రాందాసుగారు విలాసంగానే నవ్వాడు.

"జక్కులోడా... అస్సలు నీకు బతకడం బొత్తిగా చేతకాదు. అస్సలు వెనకా ముందూ ఆలోచనే లేదు. 'రాజకీయం' బొత్తిగా తెలవదు....

'రాజకీయమా?" తెల్లబోతూ అడిగాడు జక్కులోడు... వీడి భార్య అపుడే లేచి కండ్లు నులుముకుని విచిత్రంగా పక్కమీద చూస్తూ కూలబడుంది.

"మన జీవితాల్ని నిర్ణయించేవీ... తాడోపేడో తేల్చేవి రాజకీయాలు... అబ్బో.. కీలెరిగి వాత... సర్సరె... అదంతా నీకెందుకు? కానీ... ఒక్క వారంలోనే మీకందరికీ కార్డులు అందజెయ్యాలె! అందులోనూ జక్కులోడా (రహస్యంగా) చూడు... నువ్వు నా వాడివి... నేను... నీ వాడ్ని! రేపు ఎటుపోయి ఎటువచ్చినా నాకు నువ్వూ... నీకు నేనూ... అందుకనే ఇంత రాత్రివేళ నీకోసం తిరిగేది! వచ్చిందీ! మన వాళ్ళందరికీ ఇట్లా 'సేవలు' చేసే అవకాశం... ముందు ముందు దాన్ని నాకు కలిగించే అవకాశం మీక్కూడా... అర్థం కాక (చేయి నొక్కాడు) పటు.... పటు...!"

జక్కులోడు నిర్వికారంగా ఫారాల మీద సంతకాలు చేశాడు. రాందాసు గుంపుతో హడావుడిగా వెళ్ళిపోయాడు.

"అదేందయ్యా..." ఈ తెల్లకార్డులు అసలిచ్చేది లేనేలేదూ... మన జనాభాను మించిపోయి వున్నాయీ".. అని మన చెంద్రబాబుగారు వాటన్నిటినీ బోగస్ కార్డులని పీకి పారేసిండు గద! మళ్ళా ఇపుడు మన పేదల జోలెందుకు? అంటే ఆయన పాలనలో మన రాష్ట్రంలో దరిద్రం బాగా పెరిగిపోయిందన్నమాటే గదా...

"అబ్బ వుండవే... అవతలేదో వినూ...!" జక్కులోడు లొడలొడ వాగుతున్న పెండ్లాన్ని ఓ కసురుడు కసిరాడు.

"పొద్దునంత ఫొటోలు ఆ కక్కసు దొడ్డి పక్కన తీయించినవ్‌గద! వాటినేం చేస్తావంటే చెప్పవేం?" మల్లేశు రాందాసు మీద అరుస్తున్నాడు. "అరె... మరుగుదొడ్లు కట్టించుకునే వారి కోసం... మన చెంద్రబాబుగారు అరవై లక్షల మరుగుదొడ్లు... ప్రతిఒక్కడికీ ఒకటి చొప్పున కట్టించిపారేస్తున్నాడు. తలా ఒకటి!"

"సంబడం... ఇప్పటికీ వాటిని కట్టించి పారేసినట్లు జనాల ఫొటోలు తీయించి... సంతకాలు కూడా చేయించితివి. రేపు వాటినన్నిటినీ బిల్లులు చేసి మొత్తం డబ్బులు దొబ్బడానికే గదా మీ ప్లాను – ఇట్లా ఎన్ని పథకాలనీ... పాడనీ మా మొహం మీద మాయమాట.. లు...

రాందాసు గుంపు అక్కడ్నుంచి అదృశ్యమయింది!

* * *

"ఏందె అన్నా... అర్ధరాతిరి రేషను కార్డులిస్తామని ఇల్లిల్లు తిరుగుతున్నరు. దాని వెనక అసలు మతలబేందే!" జక్కులోడు అడిగాడు.

"కార్డులు అందరికీ ఇస్తరు –ఎందుకివ్వరు?" యాద్గిరి బీడీ విసిరేసి తాపీగా అన్నాడు.

"అబ్బ... మంచిపనేగదా... అబ్బో!" జక్కులోడు చంకలెగరేశాడు.

"వాటిమీద బియ్యం మాత్రం ఇవ్వరు!" యాద్గిరి తాపీగా బీడివెలిగించి అన్నాడు. జక్కులోడు విరుచుకుపడిపోయాడు! ●

✻ డాక్టర్ పి.దక్షిణామూర్తి

ఫైలేరియా వ్యాధి

దోమకాటు వల్ల మనిషికి దాపురించే వ్యాధుల్లో మలేరియా తరువాత ఫైలేరియా ముఖ్యమైనది. అందరికీ పరిచయమైన 'బోదకాలు'ను కలుగజేసే ఈ వ్యాధిని మన దేశంలో ముఖ్యంగా 'ఉచేరేరియా బాన్ క్రాఫ్టి', 'బి.మలయి' అనే పేరసైట్లు కలిగిస్తున్నాయి. అందులోనూ 'ఉ. బాన్ క్రాఫ్టి' 98 శాతం వ్యాధికి కారణభూతమవుతున్నది. భారతదేశంలో సముద్ర తీర ప్రాంతాలలో ముఖ్యంగా కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఈ వ్యాధి ప్రబలంగా ఉన్నది.

జీవిత చక్రం

మనిషి లింఫ్ కోశంలో పెరిగి పెద్దవయ్యే 'పేరసైట్లు' పాము ఆకారంలో ఉంటాయి. మగ పేరసైట్ల కన్నా ఆడ పేరసైట్లు పొడవుగా ఉంటాయి. ఆడ పేరసైట్లు రోజుకు 50 వేల దాకా 'మైక్రోఫైలేరియా' (పిల్లలను) లను ఉత్పత్తి చేస్తాయి. తరువాత ఇవి రోగి రక్తంలోకి ప్రవేశిస్తాయి.

'క్యూలెక్స్ ఫాటిగాన్స్' అనే జాతి దోమలు రోగిని కుట్టినపుడు, ఈ 'మైక్రో ఫైలేరియా'లు దోమ కడుపులోకి ప్రవేశిస్తాయి. అక్కడ 'లార్వా'లుగా వృద్ధి చెంది దోమ నోటిలోనికి చేరుతాయి. అటువంటి దోమ కుట్టినప్పుడు మరల ఈ 'లార్వా'లు ఇంకొక మనిషి రక్తంలోకి ప్రవేశించి లింఫ్ ధాతువులలో చేరి పెద్ద పేరసైట్లుగా రూపొందుతాయి.



మైక్రోస్కోప్‌లో కనిపించే 'మైక్రోఫైలేరియా'

'మైక్రోఫైలేరియా'లు రాత్రిపూట ఎక్కువ సంఖ్యలో రోగి రక్తంలో తిరుగాడుతుంటాయి. అందువలన రాత్రి పది గంటల నుంచి రెండు గంటలలోపుగా రోగి వేలు నుంచి తీసిన రక్తం బిందువులను 'మైక్రోస్కోప్' కింద ఉంచి పరీక్ష చేస్తే, ఈ 'మైక్రోఫైలేరియా'లు కనిపిస్తాయి.

ఫైలేరియా వ్యాధి లక్షణాలు

ఫైలేరియా వ్యాధి ప్రాథమిక దశలో తరచుగా జ్వరం వచ్చి, చంకలలో, గజ్జలలో బిళ్ళలు కట్టడం, లింఫ్ నాళాలు వాచి ఎర్రగా గీతలలాగా కదుములు కట్టడం, యాంటీ బయాటిక్ మందులు వాడగానే జ్వరం తగ్గి మరల అవే లక్షణాలు అప్పుడప్పుడు పునరావృతం కావడం ముఖ్య లక్షణాలు. కొన్ని సంవత్సరాలు గడిచాక - కాళ్ళు, చేతులు, జననేంద్రియాలు బాగా వాచి, గట్టిపడి, మందమైన చర్మంతో వికృతాకారం దాలుస్తాయి. బోదకాలు, బోదచెయ్యి మన ప్రాంతాలలో అందరికీ సుపరిచితమే కదా! ఫైలేరియా వలన వరిబీజం కూడా రావచ్చు. ప్రాథమిక దశలోనే వైద్యుని సలహా ప్రకారం 'డై-ఇథైల్ కార్బమజైన్'

ప్రాథమిక దశలోనే రొమ్ము కాన్సర్‌ను కనిపెట్టే సాధనం

సాంప్రదాయిక ఎక్స్‌రేలలో ఉన్న పరిమితుల మూలంగా రొమ్ములో 10-12 మి.మీ. పరిమాణం ఉన్న గడ్డలను కనుగొనడంలో నేడు డాక్టర్లు విఫలమవుతున్నారు. అయితే బ్రిటన్‌లోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ లండన్ (యు.సి.ఎల్) కు చెందిన డాక్టర్ రాబర్ట్ స్పెల్లర్, ఆయన అనుచరులు కనుగొన్న నూతన పరికరం మూలంగా చాలా ప్రాథమిక దశలోనే రొమ్ము కాన్సర్‌ను కనుగొనే వీలు ఏర్పడింది. కేవలం నాలుగు మిల్లీమీటర్ల వైశాల్యం ఉన్న గడ్డలను కూడా కనుగొనే విధంగా వారు ఈ పరికరాన్ని రూపొందించారు. ఆరోగ్యవంతమైన కణాల కంటే భిన్నమైన ఫలితాన్ని రోగకారక కణాలు ఎక్స్‌రేలో చూపుతాయని ఈ పరిశోధకులు అంటున్నారు. వారు ఈ కిరణాలను విభిన్న దిశల్లో ప్రయోగించి చూశారు. ఈ ప్రభావాన్ని అంచనా వేసి కాన్సర్ కారక కణాలను పసిగట్టేందుకు డిఫ్రాక్షన్ ఎన్‌హాన్స్‌డ్ బ్రెస్ట్ ఇమేజ్ (డి.ఇ.బి.ఐ.) అనే ఈ పరికరాన్ని పరిశోధకులు కనుగొన్నారు. మామూలు ఎక్స్‌రే మాదిరిగానే ఈ సాధనం కూడా పని చేస్తుంది. దీనిలో మరో డిటెక్టర్ కూడా ఉంటుంది. ఇది ఆ ప్రభావాన్ని అంచనా వేస్తుంది. సాంప్రదాయిక ఎక్స్‌రే కనిపెట్టలేని గడ్డలను కూడా ఈ నూతన పరికరం కనిపెడుతుంది. దీనివల్ల ఫలితాలు త్వరితంగా వస్తున్నాయి.



(హెట్రాజాన్ లేక బెనోసైడ్) యాంటీబయాటిక్‌లు వాడితే బోదకాలు మొదలైన కాంప్లికేషన్స్ రాకుండా చేసుకోవచ్చు.

నివారణ

ఫైలేరియా రోగులకు, వ్యాధి లక్షణాలు లేకపోయినా రక్తంలో మైక్రో ఫైలేరియా ఉన్న కేరియర్లకు 'డై-ఇథైల్ కార్బమజైన్' రెండు వారాల పాటు ఇవ్వడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని కొంత వరకు అరికట్ట వచ్చు.

ఈ వ్యాధికి తొలి దశలో పూర్తి చికిత్స ఉంది. బోదకాలు బారిన పడిన వ్యాధిగ్రస్థులకు ప్లాస్టిక్ సర్జరీ వంటి శస్త్రచికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చినా అవి వ్యాధిగ్రస్థులకు సంపూర్ణ తృప్తిని ఇవ్వలేవు.

మనదేశంలో దోమలు జాస్తి కావడానికి, ఫైలేరియా వ్యాధి ప్రబలడానికి మురికినీటి పారుదల సౌకర్యం లేకపోవడం, పట్టణాల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా ఉండకపోవడం ముఖ్య కారణాలు. మురికి నీటి గుంటలు, అపరిశుభ్రమైన కాలువలు, సెప్టిక్ ట్యాంకులు మొదలైనవి దోమల పెరుగుదలకు అనుకూల ప్రదేశాలు. ఇందుకోసం డ్రైనేజి సౌకర్యాలను మెరుగుపరచడం, గుంటలను పూడ్చడం వంటి చర్యలను చేపట్టడం అవసరం.

దోమల లార్వాలను సంహరించే తైలాలను (పైరోసిస్ ఆయిల్-ఇ, ఎబేట్, బెటెక్స్ మొదలైనవి) ఉపయోగించి దోమల సంఖ్యను బాగా తగ్గించే కృషి జరగాలి. ఇళ్ళలో దోమ తెరలను ఉపయోగించాలి. ప్రభుత్వం 'జాతీయ ఫైలేరియా నివారణ' కార్యక్రమాన్ని పట్టణాలతో పాటు గ్రామాల్లో కూడా అమలు జరిపేందుకు కృషి చేయాలి. ●

డాక్టర్ జి.ఎస్.కె.శేఖర్,
జనవిజ్ఞాన వేదిక, సబ్‌కమిటీ మెంబర్, హైదరాబాద్

డాక్టర్ సలహాలు

◆ నా వయస్సు 40 సంవత్సరాలు. నాకు మూత్రం ఎక్కువసార్లు అనగా ప్రతి అరగంటకు ఒకసారి పోవాలి. మూత్రం కూడా పూర్తిగా రాదు. అనగా అసంపూర్తిగాను, మాటిమాటికి వస్తుంది. దీనికి ట్రీట్‌మెంట్ తీసుకున్నాను. ఇప్పుడు మంటతో కూడిన మూత్రం అదే విధంగా మాటిమాటికి వస్తోంది. అన్ని టెస్టులు చేశారు. మూత్ర పరీక్ష, రక్తపరీక్ష, స్కానింగ్ మూత్రాశయంను తీశారు. కాని నాకు ఏమున్నదీ సరిగా చెప్పడం లేదు. గౌట్ ఉందా? ఒరిపిడి ఉందా! లేక రాళ్ళు ఉన్నాయా! నాకు షుగర్ లేదు. బి.పి. లేదు. అన్నీ బాగానే ఉన్నాయి. దయచేసి నాకు ఏముందో చెప్పండి.

- లక్ష్మీదేవి, ఆదోని

మూత్రం అసంపూర్తిగా, మాటి మాటికీ రావడానికి కారణం, మూత్రపిండాలు, మూత్రనాళం లేదా మూత్రాశయంలో రాళ్ళు ఉండడం, వాటిమూలంగా ఇన్‌ఫెక్షన్ రావడం వల్ల కావచ్చు. మీరు సరైన డాక్టర్‌ని సంప్రదించి CUE, Urine C/S, KUB, U/S మొదలగు పరీక్షలు చేయించుకొని తగిన మందులు రెండు వారాల వరకు వాడి, మరల ఇన్‌ఫెక్షన్ తగ్గిందో లేదో CUE పరీక్ష ద్వారా నిర్ధారించుకోవాలి. అలాగే రాళ్ళు వుంటే, మాటిమాటికి ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, శస్త్ర చికిత్స ద్వారా తొలగించాలి. రాళ్ళు చిన్నవి అయితే క్రమేణా నీరు ఎక్కువగా తాగడం వల్ల మూత్రంలో పోయే అవకాశం ఉంది.

సరైన మందులు, సరైన మోతాదులో, తగినంత కాలం వాడక పోవడం వల్ల కూడా ఇన్‌ఫెక్షన్ తిరగబెట్ట వచ్చు. మీ సమస్యకు ఇతర కారణాలు కూడా ఏమన్నా వున్నాయేమో నిర్ధారించుకోవాలి.

◆ డాక్టర్‌గారూ నేను ఉదయం లేవగానే 5 కి.మీ. వాకింగ్ చేస్తాను. కాని నాకు మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయి. ఒక కి.మీ. తరువాత కుడిపక్కలో నొప్పి వస్తుంది. మొత్తం బాడీ అంతా నొప్పిగా ఉంటుంది. దీనికి పరిష్కార మార్గం తెలుపగలరని మనవి.

- ఎ.సాంబయ్య, హన్మకొండ

మీరు ఎంతకాలం నుంచి వాకింగ్ చేస్తున్నారో రాయలేదు. ఇటీవలనే మొదలుపెట్టి ఉంటే ఒకేసారి అంత దూరం నడవడం తగ్గించాలి. నొప్పి రాకుండా ఉన్నంత వరకే నడవాలి. వ్యాయామం మొదలుపెట్టిన వెంటనే శరీరానికి బాగా శ్రమ కలిగేలా చేయరాదు. ముందు ఒక కిలోమీటరు, ఆతరువాత రెండు కిలోమీటర్లు ఇలా పెంచుకుంటూ పోవాలి. అప్పుడు మన శరీరం దానికి అలవాటు పడుతుంది. ఇక మీరు రాసిన నొప్పులకు సంబంధించి ఒకసారి డాక్టర్‌ను సంప్రదిస్తే మంచిది.

గమనిక

గత వారం సంచికలో సాంకేతిక కారణాల వల్ల ప్రశ్న, జవాబు తారుమారు అయ్యాయి. వాటిని ఈ వారం సరిచేసి ఇస్తున్నాం. అసౌకర్యానికి చింతిస్తున్నాం.

ప్రజావిముక్తికి దోహదపడే పుస్తకం

ప్రపంచీకరణ నేపథ్యంలో వర్ధమాన దేశాల్ని యధేచ్ఛగా కొల్లగొడుతూ వాటి అస్తిత్వాన్ని-సంస్కృతిని క్రమంగా నాశనం చేస్తున్న ఈనాటి అస్తవ్యస్త పరిస్థితులలో పాలో ఫ్రెయిరె రచనల ఆవశ్యకత ఎంతైనా వుంది.

బ్రెజిల్ దేశపు విద్యావేత్త, పీడిత ప్రజాయోధుడు పాలో ఫ్రెయిరె రాసిన "విముక్తి-విద్య" అనే ఈ పుస్తకం ప్రపంచాన్ని ఆకర్షించిన అరుదైన గ్రంథాలలో ఒకటి. వామపక్ష మేధావులు, సామాజిక కార్యకర్తలు, జనహితైషులైన విద్యావేత్తలు దీన్ని తమ అవగాహనకు కరదీపికగా పరిగణిస్తున్నారు. ప్రధానంగా వర్ధమాన దేశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందిన, వర్గ సమాజాలలో ప్రజావిముక్తి కోసం పోరాడే వారందరూ అవశ్యంగా అర్థం చేసుకోవలసిన అమూల్యాంశాలు ఫ్రెయిరె అనితర సాధ్యమైన స్పష్టతతో, ఆచరణాత్మక అనుభవంతో వివరించడం ఇందుకు ప్రధాన కారణం. ఇది కేవలం విద్యాబోధనకు సంబంధించిన పుస్తకమని ఎవరైనా అనుకుంటే పొరపాటే. అంతకుమించి ఇది విప్లవ పోరాటాలలో, విముక్తి ఉద్యమాలలో నిమగ్నమైన ప్రతి ఒక్కరికి శిరోధార్యమనదగిన ప్రాథమిక ప్రామాణిక సూత్రాలను ఎరుకపరుస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే రాజకీయ, సామాజిక, మనస్తత్వ, విద్యా సంబంధమైన సమస్యలను ఏకసూత్రంతో విశ్లేషిస్తుంది. వర్గ సమాజంలో మనుషులు తమ సహజ స్వభావాన్ని కోల్పోయే విషాద క్రమం ఎలా జరుగుతుందో అద్భుతంగా వివరిస్తుంది. ఏడవ వర్గం కల్పించిన అనేక భ్రమలు-భావజాలంలో కూరుకుపోయిన ప్రజలను బయటకు లాగాలి. సంభాషణ ద్వారా ఆ భావజాలం నుండి బయటకు రప్పించాలి. అధ్యయనం, ఆచరణల సమ్మేళనంతో వారిని కర్తవ్యోన్ముఖులను చేయాలి. ఇది ఫ్రెయిరె అభిప్రాయం.

ఈ పుస్తకంలోని మొదటి అధ్యాయం పీడితులకు బోధనాశాస్త్రం ఆవశ్యకతను, పీడకులకు, పీడితులకు మధ్య వున్న వైరుధ్యం - దాన్ని అధిగమించడం, విమోచన ఒక పరస్పర క్రమంగా తెలియజేస్తుంది. రెండవ అధ్యాయంలో పీడనకు పరికరంగా విద్య గురించి 'నిధి' భావనా - దాని పూర్వాపరాలు, విమోచన పరికరంగా విద్య గురించిన సమస్య - దాని అవసరాలు, విద్యా ఉపాధ్యాయుని, విద్యార్థికి మధ్య వున్న వైరుధ్యం కాకూడదనీ, సంపూర్ణ మానవులుగా ఎదగాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. ఇద్దరి మధ్య సాన్నిహిత్యాన్ని ఏర్పరిచే సంభాషణ, స్వాతంత్ర్య సాధనగా విద్యా కార్యక్రమ విషయం, ఉత్పాదన విషయం శోధన-దాని విధానం గురించి మూడవ అధ్యాయం తెలియజేస్తుంది. నాల్గవ అధ్యాయం సాంస్కృతిక కార్యాచరణకు ప్రతిస్పర్ధించే సిద్ధాంతాల సూత్రాల గురించి వివరిస్తుంది. సామాజిక రాజకీయ కోణాల నుంచి ఫ్రెయిరె బోధనల ప్రాధాన్యతను పాఠకుడు అర్థం చేసుకున్నప్పుడే ఆ దిశగా కార్యోన్ముఖుడు కాగలుగుతాడు.



'విముక్తి-విద్య'

మూలం : పాలో ఫ్రెయిరె;
అనువాదం : అర్వియార్, వెల : రు. 40.
ముద్రణ మరియు ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్,

- కె.పి.అశోక్ కుమార్

స్వీకారం

మహాధిక్కార ప్రస్థానం
రచన : కట్టా భగవంతరెడ్డి;
వెల : రు. 30/-
ప్రతులకు : చారు గౌతమ్, హెచ్.నెం. 6-3-558, రామగిరి, నల్గొండ; ప్రజాశక్తి బుక్‌హౌస్, నల్గొండ; నవయుగ బుక్‌హౌస్, విశాలాంధ్ర బుక్‌హౌస్, హైదరాబాద్



ఆరుద్ర సినీగీతాలు
సంకలనం : కె.రామలక్ష్మి;
వెల:రు. 100/-
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు;



సామ్రాజ్యవాద సాలెగూటిలో జన జీవితాలు
రచన : పి.రంగారావు; వెల:రు. 20/-
ప్రతులకు : ప్రజాపంథా, మార్క్స్‌భవన్, విద్యానగర్, హైదరాబాద్-44; నవోదయ బుక్‌హౌస్, సహచర బుక్‌మార్క్, దిశపుస్తక కేంద్రం, హైదరాబాద్; ప్రజాశక్తి బుక్‌హౌస్, విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు; మైత్రీ బుక్‌హౌస్, విజయవాడ, మణిబుక్‌స్టాల్, నెల్లూరు.

The Tehelka Treachery and its Aftermath
Writer : Y.Harischandra Prasad
Price : 35/-
Printed and Published :
Y.Harischandra Prasad, 8-86, Satavahana Nagar, Eluru



మరో కోనసీమ పర్యాటకులకు చిరునామా

కడప జిల్లాలో రాజంపేటకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ప్రాంతంలో బహుదా, గుంజన నదుల ప్రవహిస్తున్నాయి. రాజంపేటను మరో 'కోనసీమ'గా కూడా పిలుస్తుంటారు. చూపరులను మైమరపించే అటవీసంపదకు, కొండకోనలకు, నదులకు, రమణీయ దృశ్యాలకు, పచ్చని పంట పొలాలకు ఈ ప్రాంతం ఇలవేల్పు. తొలి వాగ్గేయ కారుడు అన్నమయ్య, చారిత్రాత్మక పొత్తపి పాపవినాశానికి మారుపేరైన అత్తిరాల, మరో భద్రాదిగా పేరొందిన ఒంటిమిట్ట, భువనగిరి నరసింహస్వామి అందించిన



బౌద్ధ గుహ



సౌమ్యనాథాలయం

భువనగిరిపల్లెపేట, చిరకాలస్వప్నం అన్నమయ్య ప్రాజెక్టు, జిల్లాలో పేరొందిన నవోదయ విద్యాలయం, నందలూరులోని సౌమ్యనాథాలయానికి అందించిన ప్రాంతమిది. అందువల్లే ఈ ప్రాంతం జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందింది.

మామూలుగా కడపజిల్లా అంటే బాంబుల జిల్లాగా ఇతర ప్రాంతీయులు పిలుస్తుంటారు. అటువంటి జిల్లాలో రాజంపేట ప్రాంతంలో పర్యటించిన ఎవరైనా సరే ఇది మరో కోనసీమని నామకరణం చేసి వెళుతుంటారు. కడప-చెన్నై రహదారిలో కడపకు 45కిలోమీటర్ల దూరంలో చెయ్యేరు ఒడ్డున మండల కేంద్రమైన నందలూరు నడిబొడ్డున చారిత్రాత్మక సౌమ్యనాథాలయం వెలసింది. 11వ శతాబ్దిలో కులోత్తుంగచోళుడు దీన్ని నిర్మించినట్టు తెలుస్తోంది. 14 ఎకరాల సువిశాల స్థలంలో మూలవిరాట్టు 200 అడుగుల దూరంలో నుండే వెలుగులు విరజిమ్ముతూ కన్పించడం ఇక్కడి ప్రత్యేకత. ఈ ఆలయంలో ఎక్కువ తమిళ శాసనాలున్నాయి. మూడురాజ గోపురాలతో కోనేరుతో ప్రత్యేక అందాన్ని సంతరించుకుంది. నందలూరు సమీపంలోని అడపూరు వద్ద బౌద్ధ ఆరామాలు, బౌద్ధస్థూపాలు ఉన్నాయి. ప్రసిద్ధ బౌద్ధ కేంద్రమైన నలందలో పోల్చదగినది. కాన దీనిని నలందలూరు అని పిలచేవారు. ఇదే రూపాంతరం చెంది నందలూరుగా నేడు పిలువబడుతోంది.

పదకవితా పితామహుడు అన్నమయ జన్మస్థలమైన తాళ్ళపాక కడప-చెన్నై రహదారిలో 53 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రజల బాషలో చెప్పాలంటే శ్రీవెంకటేశ్వరునిపై 32,000 కీర్తనలు రచించి గానం చేసిన వాగ్గేయకారుడు శ్రీ అన్నమయ్య. తాళ్ళపాకలో అన్నమయ్య ఆరాధించిన చెన్నకేశవ ఆలయం, సిద్ధేశ్వరాలయం, శ్రీ చక్రాలయం, అన్నమయ్య మండపం ఉంది. రాజంపేట-చిట్వేలి మార్గంలో రాజంపేటకు 10 కిలోమీటర్ల దూరంలో బహుదానది తూర్పు తీరాన కొండపై అత్తిరాల క్షేత్రం వెలసింది. ఇక్కడ బౌద్ధమతస్థులు నివసించేవారు. పూర్వం ఇక్కడ బౌద్ధ విద్యాకేంద్రం ఉండేదని ప్రతీతి. 72 స్తంభాలమంటపం, బౌద్ధకళారీతుల్లో నిర్మించిన పరశు రామాలయం, కొండపైనున్న త్రైతేశ్వరాలయం, సహజలింగశివమూర్తి, జ్యోతిస్తంభం, శివకేశవుల ఆలయాలు ఇక్కడ ఉన్నాయి. ఈ క్షేత్రం 'దక్షిణాది'న పేరుగాంచింది. ఇక్కడి జ్యోతి స్తంభంపై వెలిగే జ్యోతి 20 కిలో మీటర్ల దురాన కూడా కనబడుతుంది. అపురూప శిల్పాలతో, అరుదైన సరస్సులో పురాణాల గాథలలో ఈ క్షేత్రం పర్యాటకుల స్వర్గంగా అలరారుతోంది.

కడప-రాజంపేట మార్గంలో కడపకు 25కిలోమీటర్ల దూరాన ఒంటిమిట్టలో శ్రీకోదండరామాలయం వెలసింది. రాష్ట్రంలో అతిప్రాచీన దేవాలయాలలో ఇది పేరు గాంచింది. ఒకే శిలలో శ్రీ సీతారామలక్ష్మణులు మలచబడ్డారు. మూడు రాజగోపురాలలో 32 అద్భుత శిల్పమయ స్తంభాలతో రంగుమంటపం, కళ్యాణమంటపం కలిగిన ఆలయమిది. బమ్మెరపోతన తన భాగవతాన్ని అంకితమిచ్చినది ఈ ఆలయానికే. ఆంజనేయులులేని రాముని గుడిగా ఇదిపేరు గాంచింది. ఆంధ్ర వాల్మీకి వాసుదేవుడు ఈ ఆలయానికి ఎన్నో సొగసులు కూర్చారు. ఫ్రెంచి యాత్రికుడు 'టావర్నియర్' ఈ దేవాలయాన్ని దేశంలోనే అద్భుత ఆలయంగా పేర్కొన్నారు. వాసుదేవు నివసించిన శృంగిపర్వతం, మృకండ మహర్షి ఆశ్రమం చూడదగ్గవి.

రాజంపేటకు సుమారు 14 కిలోమీటర్ల దూరంలో బహుదానదిపై నిర్మింపబడిన అన్నమయ్య ప్రాజెక్టు నేడు చూపరులను ఎంతగానో ఆకర్షిస్తోంది. 20 ఏళ్ళ తర్వాత 70కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ ప్రాజెక్టు రెండు కొండల నడుమ నయసోయగాలతో కొలువు తీరింది.

నియోజకవర్గ పరంగా పరిశీలిస్తే దక్షిణాన రైల్వేకోడూరు, తూర్పున నెల్లూరు - కడప సరిహద్దు, అడవులు, వెలగొండలు, ఉత్తరాన కడప-బద్వేలు నియోజకవర్గ కేంద్రాలు, పడమర రాయచోటి, లక్కిరెడ్డి పల్లె నియోజకవర్గాలున్నాయి. తూర్పు పడమరల ఉన్న దట్టమైన అడవుల్లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎర్రచందనం నిల్వలున్నాయి. ఇది ఈ ప్రాంత సంపదకు పెట్టని కోటనే చెప్పవచ్చు. ●

ఈ కవిరాజు అక్షరాలయ శిల్పి...

* తుంబలి శివాజీ

"నాగేశ్వరి కవిరాజు అక్షరాలయం"

కూకట్‌పల్లిలోని సంగీత్‌నగర్‌లో వెలసిన గ్రంథాలయం. అది ఆ కాలనీలో ఓ మెరుపు మరక. గ్రంథాలయ పునరుద్ధరణ మాటే మరచిపోయిన ప్రభుత్వాల పాలనా వైభవానికి చల్లని చురక.

గత అక్టోబరులో జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా॥ సి.నారాయణరెడ్డి చేతుల మీదగా, కాళీపట్నం రామారావు, శ్రీసుభా, ఎ.బి.కె.ప్రసాద్, మునిపల్లెరాజు, చంద్రశేఖర్ అజాద్ మొదలైన ఎందరో రచయితల సమక్షంలో సంగీత్‌నగర్ కాలనీవాసుల సాక్షిగా ఆవిష్కరించబడిందీ గ్రంథాలయం. గ్రంథాలయాలు కనుమరుగైపోతున్న తరుణంలో, నిస్వార్థంగా తన ఇంటి పైభాగాన్ని గ్రంథాలయానికి వెచ్చించిన 'కవిరాజు'గా ప్రసిద్ధులైన పి.సత్యనారాయణరాజు అభినందనీయులు. నమ్రత నడయాడే కవిరాజుని కదిలిస్తే "ఇది మా సంగీతనగర్ కాలనీ వాసులకోసమే కాదు. అందరికీ కూడా. ఇక్కడ ఎటువంటి సాహితీ కార్యక్రమాలకైనా ఎల్లప్పుడూ తలుపులు తెరిచే వుంటాయి. నూతన కవులు, రచయితలు తమ పుస్తకాలను ఇక్కడ ఆవిష్కరించుకోవచ్చు. ఇది శాశ్వత సాహితీ వేదిక కావాలన్నదే మా లక్ష్యం" అంటారు. ఆ గ్రంథాలయం గోడలపై కనబడే "అక్షరం పలికితే ఆలయం, అక్షరం పగిలితే ఆయుధం", "లక్షలు అంతస్తుని పెంచుతాయి, అక్షరాలు అంతస్సుని పంచుతాయి" "లక్షలు పోట్లాడతాయి - అక్షరాలు మాట్లాడతాయి- వంటి మంచి మాటలను చూస్తే రాజుగారి మంచి మనస్సు ఇట్టే అర్థమై పోతుంది. అటువంటి కవి రాజుతో కాసేపు...

మీకీ గ్రంథాలయాన్ని స్థాపించాలన్న ఆలోచన ఎలా వచ్చింది?

ఇది నా చిన్ననాటి కల. నాకు ఊహ తెలిసేటప్పటికే అమ్మానాన్నా పోయారు. పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు మాది. నన్ను పట్టెంపాలెంలో మా పెదనాన్నగారు చదివించారు. తల్లిలేని పిల్లవాణ్ణనేమో చిన్నప్పట్నించీ అందరూ నన్ను సున్నితంగా చూసుకునేవారు. నాకప్పుడు పుస్తకాలే ఆటవస్తువులు... ప్రకృతే నా తోడు. అప్పట్నించీ నాకంటూ ఎక్కువ పుస్తకాలు ఎప్పటికైనా సంపాదించుకుంటాను.. అనుకుంటూ వచ్చేవాడిని... అదే స్ఫూర్తి.

మీ ప్రస్థానం ఎక్కడ మొదలైంది ?

నన్ను పెంచిన తల్లిదండ్రులు, మేనమామ, నాకు హైదరాబాద్‌లో ఉద్యోగం ఇచ్చి ఆదుకున్న మహానుభావుడి ఫొటోలు. నేను భీమవరంలో పి.యు.సి. పూర్తి చేశాక ఇంకా చదవాలని వుండేది. కానీ చదివించేవారికి నేనో పెద్ద సమస్యనౌతున్నానని తెలిసొచ్చింది. 'ఇంకెందుకు చదువు. ఏ కొట్లోనో గుమాస్తాగా చేరిపో.." అన్నారు కొందరు. నాకు తీవ్రమైన బాధ కలిగింది. ఇంక చదవకూడదు.. నన్ను ప్రపంచమంతా చదివేలా చేసుకోవాలి అనుకొని హైదరాబాద్ చేరుకున్నాను. అయితే నాకు ఎవర్నీ ఏదీ అడగడం చేతకాదు. గుండె నిబ్బరం చేసుకుని 'బైలాజికల్ ఇవేర్స్' జి.ఎ.ఎన్.రాజుగారి దగ్గరకెళ్ళి ఉద్యోగం కావాలన్నాను. ఎవరైనా తెల్సిన వాళ్ళ పేర్లు చెప్పమన్నారు. నాకెవరూ తెలీదు. మూడు నెలలు నన్ను పరీక్షించి అక్కడ ఉద్యోగమిచ్చారు. అక్కడ్నించి ఐ.డి.పి.ఎల్.లో చేరాను.

ఈ గ్రంథాలయం కట్టడంలో మీరు పడ్డ తపన ?

1976లో సంగీత్‌నగర్‌లో స్థలం కొనుక్కొన్నాను. శంకుస్థాపన చేసిన రోజునే మిత్రులు ఎం.వి.కృష్ణారెడ్డి గారితో ఓ మాట అన్నాను. "ఇది భవిష్యత్తులో లైబ్రరీగా వుంటుంది" అని. అలా కొంతకాలం గడిచింది. ఐ.డి.పి.ఎల్. సిక్ అయ్యింది. లాభాల్లేవు. ఉద్యోగ విరమణ. గ్రంథాలయ నిర్మాణం ఎలా సాధ్యం? జిన్నూరు హైస్కూల్లో నా క్లాస్‌మేట్ అయిన ఆడిటర్ ఎన్.రామరాజుని 1999లో హైస్కూలు స్వర్ణోత్సవాల్లో కలిశాను. నా కోరికని చెప్పాను. తన ఆదాయంలో 10శాతమిస్తానని మాటిచ్చాడు. వారి అన్నగారి వద్దకి తీసుకెళ్ళాడు. నన్నడగమన్నాడు. బిడియంతో అడగలేకపోయాను. వారికి నా బాధ అర్థమై 20 వేల రూపాయల సాయం అందిస్తామన్నారు. నా 'సూర్య కఠారి' కవితా సంకలనాన్ని ఆంగ్లంలోకి అనువదించి ప్రచురించాలని దాచి పెట్టుకున్న 20 వేలను అందులో చేర్చాను. నాకు పిల్లల్లేరు. ఉద్యోగ విరమణ తర్వాత వచ్చిన డబ్బుల్ని లైబ్రరీకి పెట్టేసి నువ్వు అడుక్కొని బతుకుతావా..? తర్వాత నిన్ను పోషించడానికి ఎవరున్నారు అన్నారు కొందరు మిత్రులు. ధర్మకార్యాలను

వేప చెట్టు

అజాడిరక్త ఇండికా
మా దొడ్లోని వేప చెట్టూ
తూర్పు ఎర్రబడక ముందే
చీకట్లు విచ్చుకోక ముందే
మా పళ్ళల్లో వేప పుల్ల...
పడమర గర్జించిందా
ఆయిటి చినుకు పడిందా
చర్రున నేలపాపిట తీస్తూ
ప్రకృతి ప్రాణాల్ని తట్టి లేపిన
వడ్ల సత్తయ్యా చేతి వేపనాగలా

మా తిండి గింజల సృష్టి కర్తా
నీ ఇగుర్లు ఆకులు
పువ్వులు గింజలు
అన్నీ అరచేతిలోని ఔషధాలే
వేప మొలవని చోట
తెలివి మొలిచిన చోట
నయా దోపిడి మొదలైంది
వేప పేటెంటు చేయబడింది
మా ఊరు వలస పాలైంది

\- యెన్నం ఉపేందర్


గ్రంథాలయాన్ని ప్రారంభించిన అనంతరం పుస్తకాలను తిలకిస్తున్న సి.నా.రె. తదితరులు

ప్రోత్సహించే ఎ.ఎస్.రాజుగారి దగ్గరకి వారి తమ్ముడు రామరాజు నన్ను తీసుకెళ్లాడు. ఆయన 25 వేలు ఇస్తామన్నారు. నా మిత్రులు రంగరాజు సతీసమేతంగా నాకు ఇందులో నైతికంగా, ఆర్థికంగా తోడ్పడ్డం మరువలేను. నా ప్రయత్నాలన్నీ గమనిస్తున్న ఎం.వి.కృష్ణారెడ్డిగారు "ఏం రాజూ... ఎప్పుడు లైబ్రరీ కడతావ్..." అని పదేపదే గుర్తు చేస్తుండేవారు. నా దగ్గర సరిపడేంత మొత్తం లేదు. ఆయన తన ఇంజనీర్‌ను ఎంత ఖర్చవుతుందో లెక్కేసుకురమ్మని పంపాడు. లెక్కేస్తే సగం కూడా నా దగ్గర లేదు. రంగరాజుగారి తర్వాత ఈ నిర్మాణానికి ఎక్కువ బాధ్యత నెత్తిన వేసుకున్నది ఆయనే. కట్టించిందీ ఆయనే. నా సంగీత్‌నగర్ కాలనీ మిత్రులందరి సహకారంతో ఈ రోజు ఇలా రూపుదిద్దుకుందీ గ్రంథాలయం.

మీకు కవిత్వంపై ఆసక్తి ఎలా కలిగింది ?

మా నాయనమ్మ ఆమె అక్కా, చెల్లెళ్ళు ఐదుగురు సంప్రదాయబద్ధమైన కవిత్వం చెప్పేవారు. వారు మా నాన్నగారికి పద్యాల్లో ఉత్తరాలు రాసేవారు. తర్వాత అవి నేను చదివేవాణ్ణి. అలా నాకు కవిత్వంపై దృష్టి కలిగింది. హైస్కూల్లో ఒకసారి నేను చేసే అల్లరి భరించలేక తెలుగు మాష్టారు బెంచీ ఎక్కమన్నారు. నేను విన్లేదు. మరో మాష్టారొచ్చి నన్ను కోరారు. బెంచీ ఎక్కాను. నాకు తెలుగు మాష్టారంటే గౌరవం. కానీ ఆయన చెప్తే వినకుండా వేరే మాష్టారు చెప్పే వరకు బెంచీ ఎక్కలేదన్న బాధ కలిగింది. ఆ బాధలోంచే 'నేరము చేసితి..' అంటూ ఒక కందపద్యం రాశాను. తెలుగు మాష్టారు చూశారు. 'బావుందిరా' అంటూ 'విజయ విలాసం' నాకు బహూకరించారు. అప్పుడు నాకు కవిత్వంలో చిక్కదనం-చక్కదనం తెలిశాయి.

ఎన్నో సాహితీ ప్రక్రియలుండగా కేవలం కవిత మాత్రమే ఎందుకు ఎన్నుకున్నారు ?

మొదట్లో కథలు రాశాను. అయితే వాటిని ఏ పత్రికకూ పంపలేదు. హైదరాబాద్‌లో ఉద్యోగం కోసం తిరుగుతున్నప్పుడు సనత్‌నగర్‌లో ఓ పార్కులో కూర్చుని నాకు ఉద్యోగం వచ్చేసినట్లు ఊహించుకుని పొయిట్రీ రాసుకున్నాను. అలా వచన కవిత ప్రారంభమైంది. అదే నా మొదటి కవితగా చెప్పుకోవాలి. ఉద్యోగంలో చేరాక మిత్రులెందరో కలిశారు. శ్రీసుభా, ఎల్లోరా, పాలకోడేటి, పి.ఎస్.నారాయణ... ఇలా మేమంతా ప్రతినెలా మా ఇంట్లో సాహితీ సమావేశం జరిపే వాళ్ళం. నా చేత కవితలు రాయించి మిత్రులే పత్రికలకు పంపేవారు.

"నేను కార్మికుణ్ణి
పశ్చిమ దిక్కు పారబోసిన చీకటిగనుల్ని
తవ్వి పోస్తున్న శ్రామికుణ్ణి..." అంటూ ప్రారంభించిన కవితల్ని సంకలనం చెయ్యాలని మిత్రులు ఒకటే పోరు. కనిపించిన ప్రతిసారీ కొత్త కవిత చెప్పకపోతే బాగోదనే వారు కుందుర్తి ఆంజనేయులుగారు. "ఇవన్నీ పుస్తకంగా వేయమంటే కనబడ్డం మానేస్తావా" అంటూ గట్టిగా పట్టుకొన్నారు మిత్రులు ఆచార్య తిరుమల. నా మొదటి కవితా సంపుటికి "సూర్యరథం" అన్న టైటిల్ ఖరారు చేస్తున్నానన్నాడు శ్రీసుభా. ఆ తర్వాత సూర్యధ్వజం, సూర్యకటారి, సూర్యాంశువులు వచ్చాయి.

మీ కవిత్వం నిండా భావపరంపరలే అనుకుంటాను...

సమాజం – ప్రకృతి – తాత్త్విక చింతనల ముప్పేటల హోరమే స్వచ్ఛమైన కవిత్వమని నేనంటాను. కారుణ్యంలోంచి పుట్టిన కమ్యూనిజం శాశ్వత యుగధర్మం. ధర్మ సంస్థాపన కోసం దుష్ట సంహారమే భారతీయ సంస్కృతి. ఆ ఊపులోంచే నా కవిత్వం పుట్టింది. ఐ.డి.పి.ఎల్. సహచరులతో కలిసి 'లేడి చంపిన పులి నెత్తురు' ఆవిష్కరించి శ్రీశ్రీకి చూపాను. కాసింత తల పంకించి "పులి చంపిన లేడి నెత్తురు కావాలోయ్ నవకవనానికి... అన్నాన్నేను. కానీ నువ్వు లేడి చంపిన పులి నెత్తురే కావాలంటున్నావ్, బావుంది" అన్నాడు.

మీకొచ్చిన అవార్డులు ?

వస్తేగా? పుచ్చుకుంటేగా... నేను ఏ గుర్తింపునీ కోరుకోలేదు. రిక్షాతొక్కే వాడిపై కవిత్వం రాసి పేరు పొంది పెద్దవాడై ఆ రిక్షావాడి బతుకునే మరిచే కవి కంటే, రిక్షావాడు తన బరువు లాగలేనప్పుడు కాసేపు దిగి సాయపడ్డ మనిషి నాకిష్టం. కవిత్వమంటే కన్నీరు కార్చడం కాదు. కన్నీరు తుడవడం. నా పుస్తకాలు చదివి ఎంతో రిలీఫ్‌ని పొంది నాకు ఫోన్ చేసే మిత్రుల ప్రియవచనాలే నాకు పెద్ద అవార్డులు.

మీ గ్రంథాలయానికి 'కారా' కథానిలయం స్ఫూర్తి అనుకోవచ్చునా ?

1976 నుండి నేను చేస్తున్న మహాయజ్ఞమిది. ఇప్పటికి సాధ్యమైంది. ఇంకా పరిశోధకులకు ఉపయోగపడే సమగ్ర సమాచారాన్ని ఇక్కడ కూడబెట్టాలని వుంది. ఇందుకు అన్నివిధాలా సహకరించిన సంగీత్‌నగర్ వాసులకు, మిత్రులకు కృతజ్ఞతలు.

2002 ఆటా అవార్డు పొందిన చంద్రశేఖర అజాద్ నవల "తెలిమబ్బుల ఛాయ" నిండా మీ కవితా పంక్తులే పరుచుకున్నాయి. కారణం?

మిత్రుడు అజాద్ నా జీవితాన్ని తెలుసుకొని, మూడు తరాల చరిత్రని ఆధారంగా చేసుకొని ఆ నవల రాసేడు. దానికి ఆటా అవార్డు రావడం ముదావహం. నా కవిత్వం నిండా వున్న వచనంలో కవితాత్మ పోకుండా బేలన్స్ చేసుకోగలగడంతో అది మంచి నవలగా నిలిచింది. ●

ఇదేమి బతుకురా!



ఇదేమి బతుకురా అన్నో
రహీమన్న ఓ రహీమన్న, రహీమన్న ఓ రహీమన్న

1. గ్రీజు గుడ్డల బతుకు గిరిగీసిన బతకాయె
అరిగిపోయిన బతుకు అరువుల బతుకాయె
అతుకుల బతుకు అర్థాకలి బతుకాయె
తీరంలేని ఈ శోకాల బతుకుతో
పొద్దు పొడవక పోయె, సద్దుమణగక పోయే
॥ఇదేమి బతుకురా॥

2. కార్ఖానా కొలిమిలో కాగిన ఇరుసువా
కాకా హోటల్‌లోనా కిచిడీ మెతుకువా
బిచ్చమెత్తలేక, పరుల బొజ్జ కొట్టలేక
చెమట చుక్కల నెలవంకవైనా
రోష్నీ లేక నువ్వు చీకట్లో మగ్గావా
॥ఇదేమి బతుకురా॥

3. రంజాను రోజు బిర్యాని కరువాయె
బీబీ ముఖంలోన నవ్వులు లేవాయె
పస్తులున్న పిల్లా పాపలతోటి
పూరి పాకలేక, సెంటు భూమి లేక
నిలువ నీడలేక నువ్వు నీరసించావా
॥ఇదేమి బతుకురా॥

4. స్కాములోళ్ళంతా, దొంగస్వాములోళ్ళంతా
బాన కడుపుల బ్లాక్ మార్కెటీర్లంతా
దేశద్రోహివంటూ నిందలు మోపితే
నేలతల్లి వంక దీనంగా చూశావా
కుమిలి కుమిలి కన్నీటి పాటవయ్యావా
॥ఇదేమి బతుకురా॥

5. ఎన్నాళ్ళు ఈ బతుకు బాంఛన్ బతుకని
నడివీధిలో కొచ్చి నీలదీసి అడుగు
నమ్మించి నట్టేట ముంచినోళ్ళందరిలో, నక్కల
గుండెల్లో, తోడేళ్ళ గుండుల్లో
నిరసన జెండావై నిలువెత్తు ఎగురు
లౌకిక వాదుల్తో అడుగడుగు నడువు
॥ఇదేమి బతుకురా॥

- షేక్ కరీముల్లా

ADVOCATE

న్యాయసలహాలు

ఫోర్జరీ వీలునామా సృష్టించారు!

మా తాతగార్కి ఇద్దరు కూతుళ్ళు. మా అమ్మ పెద్దామె. మా తాతగారు చనిపోతూ ఏ వీలునామా రాయలేదు. ఆయన పేరున రెండు ఇళ్ళు, 9 ఎకరాల పొలం వుంది. మా పిన్నికి సంతానం లేదు. మా పిన్ని చనిపోయిన తరువాత మా చిన్నాయన వేరే పెళ్ళి చేసుకున్నాడు. అతను ఒక ఫోర్జరీ వీలునామా సృష్టించి ఆస్తి అంతా తనదే అని మా పొలం కౌలుకు చేస్తున్న వ్యక్తికి అమ్మి వేశాడు. అతను మరొకళ్ళకు అమ్మివేశాడు. మూడవ పార్టీకి అమ్మడం మేము కేసు వేశాక జరిగింది. 25 సంవత్సరాలు జరిగింది. పొలంలో సగభాగము మా అమ్మను స్వాధీనం చేసుకోమని కోర్టుతీర్పు ఇచ్చింది. మేము స్వాధీనం చేసుకోబోగా ఇప్పుడు మా భాగం స్వాధీనంలో వున్న మూడవ పార్టీ కోర్టులో కేసు వేశాడు. కోర్టు యధాస్థితిగా వుంచమంది ఇప్పుడు మా అమ్మభాగం పొందేదెలా. మా లాయరు మీరు మీ భాగంలో కంచెవేయండని అంటాడు. పోలీసు సహాయంతో వేయవచ్చు అది ఎంత వరకు నిలుస్తుంది.

మా భాగానికి వచ్చే భూమిలో ఏ విధమైన కట్టడం గాని లేదు. బయలు ప్రదేశం ఆ స్థలం కర్ణాటకలోని బళ్లారి లోనిది. దీనికి ముందస్తు మార్గం తెలుపగలరు.

– పి. శ్రీనివాసబాబు, అనంతపురం

మీ తాతగారు చనిపోతూ ఏ వీలునామా రాయలేదు అన్నారు. మీ చిన్నాయనగారు ఫోర్జరీ వీలునామా సృష్టించారు అని అన్నారు. మీరు దానిని ఫోర్జరీగా రుజువు చేసినట్లయితే అప్పుడే అతనిపై క్రిమినల్ కేసు పెట్టే అవకాశం వుంది.

మీరు కేసు 25 సంవత్సరాల క్రితం జరిగిందన్నారు. 25 సంవత్సరాల క్రితం కేసు వేసినప్పుడు ఆ ఆస్తిమీద అమ్మకాలు జరగకుండా 'ఇంజక్షన్' తీసుకుని ఉండాల్సింది. దాంతో ఎవరూ అమ్మడం, కొనడం వంటి లావాదేవీలు జరిగి వుండేవి కావు. మీరు దావా వేసినప్పుడు ఆ ఆస్థిమీద వచ్చే కిరాయి, పంటమీద వచ్చే పంటకౌలు గాని అడిగి ఉండాల్సింది. అలా చేసి ఉంటే 25 సంవత్సరాల తర్వాత కూడా మీరు పొందిన సగ భాగంలో మీకు వాటి మీద వచ్చే ఆదాయం కూడా లెక్క కట్టి మీరు పొంది వుండేవారు. అలా వేశారా లేదా అన్నది వివరంగా చెప్పలేదు. మీరు దావా వేసే నాటికి మూడవ వ్యక్తి ఆ ఆస్థిపై కబ్జాలో వున్నట్లు మీకు తెలిస్తే అతడిని కూడా మీరు కక్షిదారుగా చేర్చి ఉండాల్సింది. అలా చేసి వుంటే ఇప్పుడు అతను అమ్మి వుండే వాడు కాదు.

నాల్గవ వ్యక్తి ప్రస్తుతం కోర్టులో దావా వేశాడంటున్నారు. ఆ దావాలో మీరు గతంలో మీ పరంగా అయిన డిక్రీ చూపిస్తూ మీ జవాబు దాఖలు చేయండి. అతను పొందిన 'ఆర్డర్'ని వెకేట్ చేయించవచ్చు. మీరు పొందిన డిక్రీతో "ఎక్సక్యూషన్ పిటిషన్" వేసి పోలీసు సహాయం కూడా పొంది మీ ఆస్థిని కాపాడుకోవచ్చు.

మీరు 'ఆస్థి' బళ్ళారిలో ఉందన్నారు. ప్రస్తుత మీ దావాలు కూడా అక్కడి కోర్టులోనే అయి వుంటాయి. మీరు ఈ న్యాయప్రక్రియ అంతా కూడా ఎక్కడైతే ఆస్థి ఉంటుందో అక్కడి కోర్టు ద్వారానే పొందాల్సి ఉంటుంది.

> మీరు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయవాదులు సలహాలు ఇస్తారు. ఈ సమస్యలతో సతమతమయ్యే పాఠకులు తమ ప్రశ్నలను ప్రజాశక్తికి పంపిస్తే వీలువెంబడి న్యాయవాదుల సమాధానాలు ప్రచురిస్తాము.
>
> **చిరునామా :**
>
> **న్యాయసలహాలు**
> ఆదివారం అనుబంధం,
> ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్ నెం. 1,
> అశోక్‌నగర్, హైదరాబాద్ - 20

భరణం పొందవచ్చా ?

నేను 9వ తరగతి పెద్దమ్మ దగ్గర చదువుకొంటున్నాను. కారణం మా అమ్మకు వివాహం అయ్యి 14 సం॥లు. మా నాన్న నన్ను, మా అమ్మని సరిగా చూడదు. మా అమ్మని కొడుతూ వుంటాడు. నన్ను, మా అమ్మను తరిమేస్తే నేను మా పెద్దమ్మ దగ్గర చదువుకొంటున్నాను. మా అమ్మ ప్రస్తుతం నెల్లూరులో మా నాన్న దగ్గరే వుంది. మా అమ్మను ప్రతిరోజు ఏదో ఒక రకంగా బాధిస్తూనే వుంటాడు. ఆనాటి నుండి కూడా మా అమ్మ మా నాన్న వద్దనే కష్టపడుతూ వుంది. మా అమ్మ నాన్నపై పోలీస్ రిపోర్ట్ ఇచ్చింది. కానీ లాభం లేకపోయింది. ఎవరూ మా అమ్మను పోషించే స్థితి లేదు. మా అమ్మను మా నాన్న వద్దంటున్నాడు. అతని నుండి మా అమ్మ ఏమైనా భరణం పొందగలదా;? తెలుపగలరు.

– మణికుమార్, రేణిగుంట.

మీ నాన్నగారు మూర్ఖత్వంతో మిమ్మల్ని, మీ తల్లిగారిని తరివేశారన్నారు. మీరు ప్రస్తుతం పెద్దమ్మవద్ద ఉండి చదువుకుంటున్నారన్నారు. మీ ఖర్చులు కూడా మీ పెద్దమ్మగారు భరిస్తుండవచ్చు. మీ అమ్మగారు మళ్ళీ మీ నాన్నవద్దకే వెళ్ళి అతని వద్దే ఉంటోందని అన్నారు. కలిసి ఉండాలి అనుకుంటే 'మహిళా కౌన్సిలింగ్ సెల్' వారిని సంప్రదించండి. కాని పోలీసు కేసులు పెట్టకుండా ఉంటే మంచిది.

మీ అమ్మ మీ నాన్నని వదిలి విడిగా ఉండటానికి నిశ్చయించుకుంటే తన పోషణార్థం మీ నాన్న నుండి తన అవసరాలకు గాను భరణం పొందవచ్చును. ఆ భరణం అతని ఆదాయాన్ని బట్టి ఉంటుంది. ఆమె కాకుండా మేజర్ అయ్యే వరకు మీరు కూడా భరణం పొందగలుగుతారు. మీరిరువురు కూడా మీ నాన్నగారి వద్ద భరణం పొందడానికి న్యాయవాదిని పెట్టుకునే స్థోమత మీకు లేకుంటే మీకు దగ్గర్లోని న్యాయస్థానంలో 'లీగల్ ఎయిడ్' వారిని సంప్రదిస్తే ఖర్చు లేకుండా వారే మీకు న్యాయవాదిని నియమిస్తారు. తద్వారా మీరు న్యాయం పొందగలుగుతారు.

- గుండ్లపల్లి లక్ష్మీనరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

రుచి

వెజిటేరియన్ కబాబ్

కావలసిన వస్తువులు:

పచ్చి బఠాణీ గింజలు: అర కిలో
పెద్ద ఉల్లిపాయలు: మూడు (వీటిని సన్నని ముక్కలుగా చేయాలి)
వెల్లుల్లి పేస్టు: ఒక టేబుల్ స్పూన్
అల్లం పేస్టు: ఒక టేబుల్ స్పూన్
పచ్చి మిరప కాయల పేస్టు: ఒక టేబుల్ స్పూన్
గరం మసాలా: ఒక టేబుల్ స్పూన్
కారన్ ఫ్లోర్: ఒక టేబుల్ స్పూన్
నూనె: ఒక టేబుల్ స్పూన్
ఉప్పు: తగినంత

చేసే విధానం:

బఠాణీ గింజలను మరీ మెత్తగా కాకుండా ఉడికించాలి. వాటిని గారెల పిండిలా రుబ్బుకోవాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు, అల్లం, వెల్లుల్లి పేస్టును కలపాలి. టేబుల్ స్పూన్‌లో సగం నూనెను వేడి చేసి ఈ మిశ్రమాన్ని అందులో వేసి ఒక నిముషం ఉంచాలి. దీనిని చల్లార్చి అందులో కారన్ ఫ్లోర్, ఉప్పు, గరం మసాల కలపాలి. ఈ పిండిని గారెల్లా చేసి నాన్ స్టిక్ పాన్ మీద కొద్దిగా నూనె వేసి రెండు వైపులా దోరగా కాల్చాలి. వీటిని వేడివేడిగా పుదీనా పచ్చడితో తింటే రుచిగా ఉంటాయి.

రవ్వ లడ్డు

కావలసిన వస్తువులు

బొంబాయి రవ్వ: పావు కిలో
చక్కెర: రెండు వందల గ్రాములు
పచ్చికొబ్బరి: ఒక చిప్ప (తురుముకోవాలి)
పాలు: పావు లీటరు
నెయ్యి: మూడు టేబుల్ స్పూన్లు
యాలకులు: నాలుగైదు
జీడిపప్పు: 50 గ్రాములు

చేసే విధానం:

ముందుగా పచ్చి కొబ్బరి దోరగా వేయించి ఉంచుకోవాలి. కొంచె నెయ్యి వేసి జీడిపప్పు కూడా వేయించాలి. బొంబాయి రవ్వను నెయ్యి వేసి దోరగా వేయించుకోవాలి. అందులో పచ్చికొబ్బరి తురుము వేసి ఒక నిముషం పాటు కలపాలి. ఈ మిశ్రమాన్ని పొయ్యి నుంచి దించి పంచదార పోయాలి. అది బాగా కలిసేవరకూ తిప్పాలి. ఇప్పుడు బాగా వేడిగా ఉన్న పాలను పోసి కలపాలి. అందులో యాలకుల పొడి వేసి కలిపి లడ్డూలు కట్టాలి. ప్రతి లడ్డుకు ఒక జీడిపప్పును అంటిస్తే నోరూరించే లడ్లు రెడీ. జీడి పప్పుకు బదులు కిస్మిస్ కూడా వేసుకోవచ్చు.

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- పాఠశాల విద్యార్థులకు 'ప్రిపరేషన్' పాఠాలు
- విద్యార్థులకు కొత్త కోర్సుల అడ్మిషన్‌లు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి. న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'కౌన్సిలింగ్'
- 'వ్యక్తిత్వవికాసం'/మ్యాథ్స్ స్కిల్స్...... ఇలా అందరికీ అవసరమైన సమాచారమందించే ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక
- అమూల్యమైన ఈసమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు :

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 150లు, పోస్టుద్వారా రూ. 160 లు
అర్ధసంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 80లు, పోస్టుద్వారా రూ. 85 లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ/డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్‌నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20, ఫోన్ : 7665420, 7663761, మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ : 763921, **website : www.prajasakti.com, e-mail : prajasakti@hotmail.com**

చందాదారులుగా చేరండి సమాచారం మీముంగిట నిలుస్తుంది